వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

నవతెలంగాణ-కాశిబుగ్గ

రైతులు, వ్యాపారులు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. సోమవారం వరంగల్ నగరానికి వచ్చిన విప్ ఆది శ్రీనివాస్‌ను కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా



కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతులు, వ్యాపారులు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రవీందర్‌రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వివరించి వాటి పరిష్కారానికి తగిన సహాయ సహకారాలు అందించాలని కోరగా ప్రభుత్వవిప్ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి మాడూరి వేద ప్రకాష్ మాజీ అధ్యక్షుడు కటకం పెంటయ్య కాటన్ సెక్షన్ అధ్యక్షుడు చింతలపల్లి వీరారావు చాంబర్ సలహాదారు పుప్పాల యుగంధర్ పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు అదనపు కలెక్టర్ ఇన్చార్జ్ విజయలక్ష్మి, వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, ఉమరాణి, డీఆర్డీఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్‌రెడ్డితో పాల్గొని ప్రజల సమస్యలపైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు.

'విజ్ఞాన భారతి'లో మాక్ ఎలక్షన్స్

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని లేబర్ కాలనీ ప్రాంతానికి చెందిన శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్‌లో సోమవారం మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎన్నికల పట్ల అవగాహన కలగడానికి సరైన నాయకత్వం గల నాయకున్ని ఎన్నుకోవడానికి మాక్ ఎలక్షన్స్ ఎంతగానో ఉపయోగ పడతాయ



న్నారు. డబ్బు, మద్యం పంపిణీ లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికల సమయంలో డబ్బు మద్యం తీసుకోకుండా స్వచ్ఛందంగా ఓటు వేసేలా తల్లిదండ్రులకు విద్యార్థులు వివరించేలా ప్రోత్సహించినట్లు శశిధర్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ సతీమణి మృతి

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-రాయపర్తి



రాయపర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) చైర్మన్ కుందూరు రామ చంద్రారెడ్డి సతీమణి వెంకటలక్ష్మి హన్మకొండలోని తమ స్వగృహంలో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విచ్చేసి వెంకటలక్ష్మి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటీసి రంగు కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, యాదగిరి రెడ్డితదితరులు ఉన్నారు.

కరాటే డూ అసోసియేషన్ మండల అధ్యక్షులుగా నరేందర్

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ఎలక్షన్‌లో భాగంగా పర్వతగిరి మండల కరాటే అసోసి యేషన్ అధ్య క్షులుగా మండలంలోని ఏనుగల్ గ్రామనికి చెందిన గూడ నరేందర్‌వర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరంగల్ జిల్లా ఈసీ మెంబర్‌గా ఏనుగల్ గ్రామనికి చెందిన కోల పార్థసారథి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండి ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌లకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ధాన్యంలో తాలు లేకుండా జల్లెడ పట్టాలి

మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ

నవతెలంగాణ-చెన్నారావుపేట



రైతులు పండించిన వరి ధాన్యంలో తాలు లేకుండా జల్లెడ పట్టాలని బాలకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సహకరించాలన్నారు. ధాన్యం తేమ 15శాతం లోపు ఉండేలా చూసుకోవాలని, తరువాత ప్యాడి క్లీనర్‌లో పోసి జల్లెడ పట్టి తాలు లేకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జి మహమ్మద్ సలీం, ఆవుల నరేష్, అడుప ప్రదీప్,సిద్ధ చిరంజీవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

1

వరంగల్

మంగళవారం నవంబర్ 26, 2024

చీర కట్టుకొని వికలాంగుల విన్నూత్న నిరసన

వర్ధన్నపేట-నవతెలంగాణ

వర్ధన్నపేట పట్టణంలో వికలాంగులు వినూత్న నిరసన చేపట్టారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సమయంలో వికలాంగులకు కేటాయించిన సీట్లలో మహిళలు కూర్చొని వికలాంగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని చీరలు కట్టుకొని వికలాంగులు నిరసన చేపట్టారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్ అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్యబాబు, సంఘ రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి సంఘం, వర్ధన్నపేట మండల అధ్యక్షులు జేట్టబోయిన శ్రీనివాస్, సంఘం రాయపర్తి మండలం అధ్యక్షులు ఇస్లావత్ బాలకృష్ణ, తదితరులు



ఉన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటి నుండి వికలాంగులు ఇబ్బందులకు గురవుతున్నారని, బస్సులో వికలాంగులకు 3 లేదా 4సీట్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

బోనస్ చెల్లింపుల్లో తీవ్ర జాప్యం


రైతుల్లో తీవ్ర ఆందోళన

28 కేంద్రాల్లో కొనుగోళ్లు నిల్..

నాణ్యతా ప్రమాణాలతో పరేషాన్..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం సన్నాలకు సంబంధించి క్వింటాల్‌కు రూ.500 బోనస్‌గా చెల్లించనున్నట్లు ప్రకటించినా, చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. కొనుగోలు కేంద్రాల్లో ఎంట్రీ చేయకుండా, సన్నాలకు సంబంధించిన బోనస్ చెల్లింపుకు సంబంధించి సివిల్ సప్లయిస్ డిఎంలకు ఎంట్రీ చేసే అధికారం ఇవ్వడంతో కొనుగోలు కేంద్రాల్లో ఎంట్రీ త్వరితగతిన జరిగినా, మిల్లర్ల వద్ద, డిఎం వద్ద ఎంట్రీలలో తీవ్ర జాప్యం జరుగుతుంది. దీంతో సహజంగానే బోనస్ చెల్లింపులపై దీని ప్రభావం అధికంగా వుంది. మిల్లర్ల వద్ద డేటా ఎంట్రీ సైతం జాప్యం జరుగుతుండడంతో బోనస్ చెల్లింపులు తీవ్ర ఆలస్యమవుతుంది. వానాకాలం సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన నేపథ్యంలో రైతులు పెద్దఎత్తున సన్నాలను పండించారు. కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలకు సంబంధించి ధాన్యం పరిమాణం, పలు ఫైన్ వెరైటీలను సన్నాలుగా పరిగణించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మిల్లర్ల వద్ద, సివిల్ సప్లయిస్



బోనస్‌గా రూ.3.94 కోట్ల చెల్లింపు

1,376 మంది రైతులకు బోనస్‌గా రూ.3.94 కోట్లను చెల్లించారు. హన్మకొండ జిల్లాలో కేవలం 7,888 మెట్రిక్ టన్నుల ధాన్యానికి మాత్రమే క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ చెల్లించారు. మిగతా రైతులకు బోనస్ చెల్లింపులు చేయడంలో తీవ్ర జాప్యం కొనసాగుతుండడం పట్ల రైతుల్లో ఆందోళన, అసంతృప్తి వ్యక్తమవుతుంది.

డిఎంల వద్ద చెల్లింపులకు సంబంధించి డేటా ఎంట్రీ చేయడంలో జరుగుతున్న జాప్యం రైతులకు ఇబ్బందికరంగా పరిణమించింది. హన్మకొండ జిల్లాలో ఇప్పటి వరకు 31 వేల 701 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. దీనికిగాను రూ.81.88 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సి వుంటుంది. మొత్తం 5,814 మంది రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందుకుగాను కొనుగోలు కేంద్రాల్లో ఆన్‌లైన్ డేటా ఎంట్రీ 3,662 మంది రైతులకుగాను రూ.43.88 కోట్ల విలువైన 18 వేల 921 మెట్రిక్ టన్నుల లావాదేవీలను పూర్తి చేశారు. ఇందులో కేవలం 1,376 మంది రైతులకు మాత్రమే రూ.3.94 కోట్లను బోనస్‌గా చెల్లించారు.

మిల్లర్ల వద్ద జాప్యమే..

మిల్లర్ల వద్ద 17వేల 287 మెట్రిక్ టన్నుల ధాన్యానికి 91.36 శాతం ఆన్‌లైన్ ఎంట్రీ చేశారు. 3,265 మంది రైతులకు సంబంధించిన 16వేల963 మెట్రిక్ టన్నుల ధాన్యానికిగాను రూ.39.33 కోట్లు (89.65 శాతం) చెల్లింపులు జరిగాయి. ఫైన్ క్వాలిటీకి చెందిన ధాన్యాన్ని ఇప్పటి వరకు 14వేల327మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశారు. దీనికి సంబంధించి కేవలం 7,888 మెట్రిక్ టన్నులకు మాత్రమే బోనస్‌ను క్వింటాల్‌కు రూ.500 చొప్పున చెల్లించారు. మరో 31 వేల 701 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో గ్రేడ్ ఎకు సంబంధించి 14,319 మెట్రిక్ టన్నులు, కామన్ వెరైటీకి సంబంధించి 679 మెట్రిక్ టన్నులు, ఫైన్ రకానికి సంబంధించినవి 16 వేల 702 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో శనివారం వరకు 31వేల 701 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, ఓపిఎంఎస్ ఎంట్రీ కేవలం 5,814 మంది రైతులకు సంబంధించి రూ.81.88 కోట్ల చెల్లింపులకు మాత్రమే జరిగింది. ఆన్‌లైన్ డేటా ఫీడింగ్ 3,662 మంది రైతులకు సంబంధించి రూ.43.88 కోట్ల (59.69 శాతం)కు చేశారు.

28 కేంద్రాల్లో కొనుగోళ్లు నిల్..

హన్మకొండ జిల్లాలో 157 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఇందులో ఇప్పటి వరకు 148 కొనుగోలు కేంద్రాలు మాత్రమే ప్రారంభించారు. 120కొనుగోలు కేంద్రా ల్లో మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. మరో 28 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొను గోలు చేయడం లేదు. మరో 9కొనుగోలు కేంద్రా లను నేటికీ ప్రారంభించకపోవడం గమనార్హం.

భగన్‌సింగ్ నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-వరంగల్

భగత్‌సింగ్ నగర్ కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. వరంగల్ నగర కార్పొరేషన్‌లోని రెండవ డివిజన్‌లో ఉన్న భగత్‌సింగ్ కాలనీ వాసులు గత 20ఏండ్లకు పైగా నివాసం ఉంటున్నా నేటికీ సీసీ రోడ్లు, ఇంటింటికి నల్లాకనెక్షన్ ఇవ్వడంలో కార్పొరేషన్ ఘోరంగా విఫలమైందన్నారు. హనుమకొండ నార్త్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో కాలనీవాసులతో కార్పొరేషన్ ఎదుట ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పేరుతో నగరంలో గ్రీన్ చేసి బొమ్మలు పెట్టి అభివృద్ధి అయిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని, భగత్‌సింగ్ కాలనీ లాంటి కాలనీలను విస్మరించడం తగదన్నారు. తక్షణమే భగత్‌సింగ్ నగర్ కాలనీలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని



డిమాండ్ చేశారు. అలాగే ఇంటింటికి నల్లా కనెక్షన్, ఇంటి నెంబర్లు మంజూరు చేయాలని కోరారు. లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు మంద మల్లేశం, బొట్ల కుమారస్వామి, నాయకులు ఒంటెల పాపయ్య, అమత, కళావతి తదితరులు పాల్గొన్నారు.

29,30న సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా మహాసభలు

నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా మోటార్ సైకిల్ ర్యాలీ

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య సమ్మయ్య

నవతెలంగాణ-నర్సంపేట

ఈనెల 29, 30తేదీలలో నర్సంపేట పట్టణంలో నిర్వహించనున్న సీపీఐ (ఎం) 20వ వరంగల్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని నియోజకవర్గవ్యాప్తంగా మోటార్ సైకిల్ ర్యాలీ చేపట్టారు. సోమవారం పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో ర్యాలీని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా మహాసభలు ఈ నెల 29, 30 తేదీలలో నర్సంపేట పట్టణంలో నిర్వహించనున్న జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 29న బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. గడిచిన మూడేండ్లలో పార్టీ చేపట్టిన కార్యక్రమాలు, సమీక్షించుకుని రాబోయే మూడేండ్లకాలంలో ప్రజా పోరాటాల రూపకల్పన చేయడం కోసం ఈ మహాసభలు వేదిక కానున్నాయని అన్నారు.



నర్సంపేట నియోజకవర్గంలో ప్రజా పోరాటాలు నిర్వహించి అమరులైన అమరవీరుల స్థూపం ఎదుట నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, ముంజల సాయిలు, పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, బుర్రి ఆంజనేయులు, బెంబెలి మలహాల్రావు, పెండ్యాల సారయ్య ఇప్ప సతీష్, పరికి మధుకర్ వజ్జంతి విజయ, బిట్ర స్వప్న ఎండీ ఫరిదా, నాగమణి, ఏనుగుతల నరేష్, మదాసి యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై శ్రద్ధ వహించాలి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



ప్రజా సమస్యల పరిష్కారంపై శ్రద్ధ వహించాలని బల్దియా కమి షనర్ డాక్టర్. అశ్విని తానాజీ వాకడే అధికా రులను ఆదేశించారు. సోమ వారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని వివిధ సంబంధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి నగర పర్యటన సందర్భంగా అధి కారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించి విజయవంతం చేశారని అభినందించారు. సర్వేకు సంబంధించిన సమాచార నమోదుకు ఆపరేటర్లను అందుబాటులో ఉండేలా చూడాలని అదనపు కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, హెచ్ఓ రమేష్, బయలజిస్ట్ మాధవ రెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, సెక్రటరీ అలివేలు, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కులు అందరి బాధ్యత

శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి డేబొరా

నవతెలంగాణ-వర్ధన్నపేట



మహిళల హక్కులు కాపాడడానికి అందరి బాధ్యతగా సమిష్టి కృషి అవసరమని వర్ధన్నపేట బాలిక శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి డెబెరా అన్నారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 'మహిళలపై హింస వ్యతిరేక దినం-వైట్ రిబ్బన్ డే' సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు. కుటుంబం నుండి ఆడ, మగ తేడా లేకుండా సమాన పరిస్థితి కల్పించాలన్నారు. మహిళలపై, ఆడ పిల్లలపైన జరుగుతున్న హింస, వేధింపులు, అత్యాచారాలు ప్రధాన సమస్యలని, మహిళల భద్రత మన అందరి బాధ్యత అన్నారు. సర్వోదయ యూత్ అధ్యక్షులు సామాజికవేత్త అనిశెట్టి రజిత మాట్లాడుతూ మహిళల హక్కులు నిర్వీర్యం కాకుండా చూడాలని, ప్రాథమిక హక్కులు కూడా కోల్పోతున్నారన్నారు. మహిళల హక్కులు కల్పించడానికి సమాజంలోని వ్యక్తులు, వ్యవస్థలు సమిష్టి కృషి, సమానవ్యయం అవసరం అని అన్నారు. మహిళ హక్కులను కల్పించడమే మహిళా సంక్షేమమం అని, మౌనాన్ని వీడి గళం ఎత్తి, ఏకమైనప్పుడే సమానత్వం సాధిస్తామని అన్నారు. కార్యక్రమం కార్యదర్శి డాక్టర్ దామోదర్, రాజ్యలక్ష్మి, వర్ధన్నపేట ప్రాజెక్ట్ సూపర్వైజర్స్ లలిత, సువర్ణ, నీరజ, మాధవిలత,సర్వో దయ సిబ్బంది ఇందిర,ఫీల్డ్ ఆఫీసర్స్ రవీందర్, అక్తర్, నరేష్, చేరాలు పాల్గొన్నారు.

సహ చటం బోర్డులు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

సమాచార హక్కు చట్టం సూచిక బోర్డులను ఏర్పాటు చేయా లని ప్రణీత్ అన్నారు. 2005 సమాచార బోర్డులను చెన్నా రావుపేట మండల ప్రభుత్వ కార్యాల యాలు, గ్రామ ప్రభుత్వ కార్యాల యాలలో ఏర్పాటు చేయాలని తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీడీవో నల్ల శ్రీవాణిలకు సమాచార హక్కు



రక్షణ చట్టం-2005 సొసైటీ సభ్యులు సోమవారం వినతిపత్రాలను అందించారు. కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెపు ప్రణీత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ బద్ధమైన సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 5(1)(2) ప్రకారం మండలంలోని, గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల మందు సెక్షన్ 4 (4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 26ప్రకారం గ్రామస్థాయి వరకు సమాచార హక్కు చట్టంపై ప్రజలకు శాఖ పరమైన అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు.

డిసెంబర్ 6న జరిగే ర్యాలీ సభను జయప్రదం చేయండి

- లిబరేషన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మూర్తి

నవతెలంగాణ కాశిబుగ్గ



వరంగల్ మహానగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 6న నిర్వహిస్తున్న ర్యాలీ, సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నైనాలశెట్టి మూర్తి పిలుపునిచ్చారు. సోమవారం గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ స్టాలిన్ నగర్‌లో లిబరేషన్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి అధ్యక్షతన జరిగిన కరపత్ర ఆవిష్కరణకు కేంద్ర కమిటీ సభ్యుడు నైనాలశెట్టి మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మూడు సార్లు అధికారం చేపట్టిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో పేద మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతు న్నారన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగి యువత రోడ్డున పడుతు న్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడి కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవ కాశాలు కల్పించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, విద్య వైద్య రంగాలకు సరిపడ నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా హనుమకొండ జిల్లా కార్యదర్శి రొయ్యల రాజు రాష్ట్ర కమిటీ సభ్యులు గోల్కొండ కుమార్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో కొర్రీలు

రైస్ మిల్లర్ల పేచీ..కేటాయింపుల్లో ఆలస్యం..

బస్తాకు రూ.3కిలోల కోతపై రైతుల ఆగ్రహం..

నర్సంపేట మార్కెట్ గేట్ ఎదుట ఆందోళన

నవతెలంగాణ-నర్సంపేట

ధాన్యం కొనుగోలుకు అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి. కొనుగోలు సెంటర్లలో బస్తాకు 3కిలోల కోత కొర్రీలపై రైతులు మండిపడుతున్నారు. డివిజన్‌వ్యాప్తంగా కోతలు కోసి కల్లాల్లో, వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం రాసులు ఎక్కడికక్కడే నిల్వలు పేరుకపోయాయి. ఆరుగాలం కష్టపడి సన్నరకం పంటపై వేలాదిగా పెట్టుబడులు పెట్టి అమ్మకానికి తీసుకొస్తే సెంటర్‌లలో తాలు, దుబ్బ, తేమ తరుగు పేరిట కోతలు పెట్టి కొనుగోలుపై తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంటాలు పెట్టక రోజుల తరబడి ఆరబోసి కంటికి రెప్పలా కాపాడుకోవడం కష్టతరంగా మారిందని రైతులు వాపోతున్నారు. కోతల కొర్రీల వెనుక రైస్ మిల్లర్ల పేచీ ఉన్నట్లు తెల్సుతుంది. క్వింటాకు రూ.67కిలోల బియ్యం సివిల్ సప్లయ్‌కు అప్పగించడం కష్టతరమని రైస్ మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్‌పై ముందుకు రావడం లేదు. సన్నరకం ధాన్యంపై కస్టమ్ మిల్లింగ్ చేస్తే తాము నష్టపోవాల్సి వస్తుందని చెప్పడంతో పలు సెంటర్లలో ఏజెన్సీలు బస్తాకు 3కిలోల కోత పెడుతూ కొనుగోలు చేస్తున్నారు. ఈ ప్రకారంగా క్వింటాపై 8కిలోలు నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటి వరకు సివిల్ సప్లయ్ అధికారులు జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ కోసం రైస్ మిల్లులను కేటాయించలేదు.

క్వింటాకు రూ.67సివిల్ సప్లయ్ షరతును మరోసారి పునపరిశీలించాలని రైస్ మిల్లర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ పేచీ వల్ల కొనుగోలు చేసిన ధాన్యం మిల్లుల వద్ద దిగుమతి నిలిచిపోయి పలు సెంటర్‌లలో ధాన్యం నిల్వలు పేరుకపోయాయి. ఈ కారణంగా ఐకేపీ, పీఏసీఎస్, రైతు సంఘాల ఏజన్సీలు కొనుగోలు చేయడానికి వెనకడుగు వేస్తున్నారు. తక్షణమే రైస్ మిల్లర్‌లతో చర్చలు చేపడితే తప్పా కొనుగోలు పుంజుకునే అవకాశం కన్పించడం లేదు.



కొర్రీలతో వ్యవసాయ మార్కెట్‌లో పేరుకపోయిన ధాన్యం రాసులు..

ధాన్యం కొనుగోలు స్తంభించడంతో కల్లాలు, వ్యవసాయ మార్కెట్‌లు, రోడ్లపై ధాన్యం రాసులు ఎక్కడిక్కడా పేరుకపోయాయి. నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో కొద్దిరోజులుగా కొనుగోలు చేయకపోవడంతో యార్డు మొత్తం ధాన్యంతో నిండిపోయింది. డివిజన్‌లో 61వేల ఎకరాల పైగా విస్తీర్ణంలో



వరిపంట సాగు చేశారు. ఇప్పటికే చెరువు కుంటలు, గొట్టపు బావుల కింద సాగు చేసిన పంట రైతు చేతికొచ్చింది. ఈ ధాన్యం మొత్తం కొనుగోలు చేయడానికి పౌర సరఫరా శాఖ అధికారులు ముందస్తూ మేల్కొకపోవడంతో కొనుగోళ్లు ఎక్కడిక్కడా స్తంభించి పోయాయి. 71కొనుగోలు సెంటర్లకు కొన్నింట్లోనే కొనుగోలు చేస్తున్నారు. అధికారులు గన్నీ సంచులను సరఫరా చేయడంలోనూ, రైస్ మిల్లుల కేటాయింపులోనూ జాప్యం చేశారు. దీనికి తోడూ కాంటాల వద్ద కోతల కొర్రీలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది.

ఈ క్రమంలో వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం బస్తాకు 3కిలోల కోతతో కొనుగోలు చేయడంతో రైతులు ఆగ్రహించారు. గేటుకు తాళాలు వేసి ఆందోళనకు దిగారు. వెంటనే షరత్తులు లేకుండా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు రైతు కూలి సంఘం నాయకులు మోడెం మల్లేశం మద్దతు పలికారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు సమస్యను పరిష్కరించాలన్నారు. లేకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనతో తహసిల్దార్ రాజేష్ అక్కడకు చేరుకొని రైతులతో చర్చించారు. వ్యవసాయ అధికారులతో మాట్లాడిన తదుపరి కొనుగోళ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు ఎడ్ల ప్రతాప్ రెడ్డి, వెంకన్న, కందుల రమేష్, పూలక్క, పద్మ, అరుణ, విజయ, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

నవతెలంగాణ-సుబేదారి



డెబ్బై అయిదు యేండ్ల భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేలా జిల్లా సంబంధిత అధికారులకు సర్క్యులర్ జారీ చేయాలని,75ఏళ్ల రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా ఉత్సవంలా జరపాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటరెడ్డికి డిబిఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. లోకసభ,రాజ్యసభ ఉభయ సభల సంయుక్త సమావేశాలు జరుగుతున్నందున రాష్ట్ర అసెంబ్లీ, శాసనమండలి సభల సంయుక్త సమావేశాలు నిర్వహించి భారత రాజ్యాంగ స్ఫూర్తిపై చర్చించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, జిల్లా మహిళ నాయకురాలు బౌతు రాధ,అడేపు రమ,పెద్ద రమాదేవి, దళిత నిరుపేదల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింగారపు ప్రేమ్‌కుమార్, రాజు, కిరణ్, మహేందర్ పాల్గొన్నారు.

పింగిళి కళాశాలలో మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-నయీంనగర్

పింగిళి మహిళా కళాశాలలో ఈ నెల 27న టిఎస్‌కేసి (తెలంగాణ స్కిల్స్ నాలెడ్జ్ సెంటర్) ఆధ్వర్యంలో మెగాజాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా జాబ్‌మేళాలో 14 కంటే ఎక్కువ ప్రతిష్టాత్మక కంపెనీలు పాల్గొని జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తాయని, మేళాలో పదవ తరగతి/ ఇంటర్మీడియట్ /ఐటిఐ/ డిప్లమా డిగ్రీ కలిగియుండి ఆసక్తి ఉన్న విద్యార్థులు లేదా నిరుద్యోగులు జాబ్ మేళా కొరకు రిజిస్టర్ చేసుకుని మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. వివరాల కొరకు తెలంగాణ స్కిల్స్ నాలెడ్జ్ సెంటర్ మెంటార్ అయినా మహమ్మద్ రఫీని ఈ ఫోన్ నెంబర్‌తో 9885685383 సంప్రదించవచ్చునని తెలిపారు.

కడెం మండల గిర్దావర్‌పై ఒత్తిడి తగదు

తహసీల్దార్‌ను వెంటనే బదిలీ చేయాలి

రెవెన్యూ ఎంప్లాయీస్ నాన్-గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి

నవతెలంగాణ-సుబేదారి

నిర్మల్ జిల్లా కడెం మండలంలో మండల గిర్దావర్‌గా పని చేస్తున్న తక్కన్న ఈ నెల 20న విధి నిర్వహణలో ఒక్కసారిగా పక్షవాతంతో కుప్పకూలిపోయాడు. దీనికి గల కారణం తహశీల్దారు సుజాతరెడ్డి ఒత్తిడే కారనహని రెవెన్యూ ఎంప్లాయీస్ నాన్-గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి అన్నారు. సోమవారం రవి మాట్లాడుతూ కడెం మండల గిర్దావర్‌పై ఒత్తిడి తగదని, అక్కడ పని చేస్తున్న ఇద్దరు గిర్ధావర్లలో ఒకరిని డిప్యూటేషన్‌పై రెవెన్యూ డివిజనల్ అధికారి నిర్మల్ కార్యాలయానికి పంపించి ఉన్న ఒక్కరితో మొత్తం పని చేయిస్తూ విచారణ నివేదికలు త్వరితగతిన అందాలని ఒత్తిడి చేయడంతో అటు అధికారి ఆజ్ఞను అమలుచేసే క్రమంలో ఇద్దరు చేసే పనిని ఒక్కరు చేయలేక మానసికంగా ఇబ్బంది పడుతూ పక్షవాతం వచ్చి ఒక్కసారిగా కుప్పకూలిపోయారని అన్నారు. ఒత్తిడికి గురి చేస్తున్న తహసీల్దార్ సుజాతను వెంటనే అక్కడి నుంచి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని జిల్లాల్లో తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్లు కిందిస్థాయి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఒత్తిళ్లను తగ్గించుకుంటే నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.



విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో 3తరగతి నుండి పదవ తరగతి వరకు చదువు తున్న 30మంది విద్యార్థులకు స్కూలు యూనిఫాం లను సోమవారం హాస్టల్ వార్డెన్ లక్కర్సు సుష్మ పంపిణీ చేశారు. ఒక్కొక్క విద్యార్థికి నాలుగు జతల యూనిఫార్మ్స్ రాగా వారికి అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనం, ఉచిత యూనిఫార్మ్స్, బుక్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి అండగా 'రణదీర్‌రెడ్డి'

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని పెంచికల పేట గ్రామానికి చెందిన కోటగిరి మల్లయ్యగౌడ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర యువజన నాయకులు రేవూరి రణధీర్‌రెడ్డి మృతుడు కోటగిరి మల్లయ్యగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రణధీర్‌రెడ్డి మాట్లాడుతూ మృతుని కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు కుండే కృష్ణంరాజు, వెన్నపు రెడ్డి నాగరాజు, మండల పార్టీ యూత్ కార్యదర్శి మంగ రాజు, అసెంబ్లీ యూత్ కార్యదర్శి కొమ్ముల శ్రవణ్,కుండే మహేందర్, కమలాకర్‌రెడ్డి, దురి శెట్టి శ్రవణ్, ఇలసారపు చంద్రమౌళి, సుద్దాల అనిల్, ఉప్పు గళ్ల రాజు, బయ్యగాని శివ, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుల గణన సర్వే డేటా ఎంట్రీ ప్రారంభం

ఎంపీడీవో ఎం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు



సామాజిక, ఆర్థిక, ఉద్యోగ ఉపాధి రాజకీయ కుల గణన సర్వే డేటా ఎంట్రీ సోమవారం ప్రారంభం చేసినట్లు ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కుల గణన సర్వేలో భాగంగా ఆత్మకూరు మండలంలో ఇంటింటి సర్వే సుమారుగా 97శాతం పూర్తి కావడంతో గుడెప్పహడ్‌లోని విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 44మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చి సర్వేను నమోదు చేయుటకు తగు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం శ్రీనివాస్ రెడ్డి, ఎంపిఓ విమల,ఎంపీ ఎస్ఓ శ్రీదేవి పంచాయతీ కార్యదర్శులు ఎనీమరేటర్లు, డాటా పర్యవేక్షణ అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ మత్స్య శాఖకు జాతీయ స్థాయిలో ఉత్తమ ఇన్‌ల్యాండ్ ఫిషరీస్ అవార్డు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా




తెలంగాణ రాష్ట మత్స్య శాఖ కమిషనర్ కార్యాలయంలో 2024 సంవత్సరానికి గాను జాతీయ స్థాయిలో ఉత్తమ అంతర్గత మత్స్య కారుల జాతీయ అవార్డు తెలంగాణ మత్స్య శాఖకు దక్కిన సందర్భంగా తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ ఛైర్మెన్ మెట్టు సాయికుమార్ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్‌ఖన్నా గంగపుత్ర మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. అనంతరము రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన దక్షతకు నిదర్శనంగా ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ గంగపుత్ర నేతత్వములో జాతీయ స్థాయిలో అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మత్స్యకార గంగపుత్రులకు, మత్స్యశాఖ అధికారులకు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఇన్‌స్టంట్ పరీక్షలు నిర్వహించాలి

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ధర్నా

రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డికి వినతి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఎల్.ఎల్.బి, ఎఎల్ఎం, డిగ్రీ, పీజీ, ఇతర వత్తి విద్య కోర్సులలో అన్ని సబ్జెక్టులు పాసై, చివరి సెమిస్టర్‌లో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయిన విద్యార్థులందరికీ ఇన్స్ స్టంట్ పరీక్షలు నిర్వహించి విద్యా సంవత్సరం వథా కాకుండా చూడాలని కోరుతూ సోమవారం కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందు పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి,రిజిస్ట్రార్ ఆచార్య పి. మల్లారెడ్డికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి కాంపాటి పథ్వి, రాష్ట్ర నాయకులు వెంకటేష్, కావ్య, కాకతీయ యూనివర్సిటీ నాయకులు అనూష ,బాలకష్ణ, పూజిత, హేమ, సంగీత, అఖిల, ఉమేష్, ఉదయ్, శ్రీకాంత్, రవీందర్, అపర్ణ జ్యోతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో బీఆర్ఎస్, బిజెపి చర్చకు సిద్ధమా

మంత్రి పొన్నం సవాల్

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఝాన్సీరాణి

నవతెలంగాణ-కమలాపూర్



బీఆర్ఎస్ బిజెపి పార్టీలు హామీల అమలు విషయంలో చర్చకు సిద్ధమా అని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సవాల్ విసిరారు. సోమవారం మండలంలోని కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా తౌటం ఝాన్సీరాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశినీ ఐలయ్య, పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్‌బాబుతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్, బిజెపి ఇచ్చిన హామీల అమలులో దమ్ముంటే చర్చకు రావాలని మంత్రి పొన్నం సవాల్ విసిరారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కయని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రైతు భరోసా పై కొండలు, గుట్టలు, ప్లాట్లకు ఇవ్వకుండా నిజమైన రైతులకు రైతుబంధు ఇవ్వాలని సబ్ కమిటీ వేసిందని గుర్తు చేశారు. నివేదిక రాగానే రైతు భరోసా ఇస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వానికి అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఒకటో తారీఖు జీతాలు అకౌంట్లో జమ చేస్తున్నట్లు తెలిపారు.10 ఏళ్లలో బీజేపీ , బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు ఎన్ని అమలు చేశారనీ ప్రశ్నించారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. 11నెలల్లో 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. పాలకవర్గం రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని పాలకవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మౌటం కుమారస్వామి, మాట్ల రమేష్, మాజీ సర్పంచ్ మాట్ల రవీందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీజీవో కమిటీ

నవతెలంగాణ-సుబేదారి



నూతనంగా ఎన్నికైన టీజీవో కార్యవర్గ సభ్యులు సోమవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు దాసరి మురళీధర్‌రెడ్డి కార్యవర్గ సభ్యులను కలెక్టర్‌కు పరిచయం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు, వివిధ శాఖల గెజిటెడ్ అధికారులందరూ జిల్లా అభివృద్ధికి , ప్రభుత్వ పతకాలు ప్రజలకు చేరవేసేందుకు కృషి చేయాలని సూచించారు. సంఘానికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని అభినందలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి మురళీధర్‌రెడ్డి, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, అన్వర్ హుస్సేన్, శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది ఆంజనేయులు, చంద్రశేఖర్, రఘుపతిరెడ్డి, డాక్టర్ మహేష్ కుమార్, మాధవరెడ్డి, సంతోష్, రవి ప్రసాద్, శ్రీనివాసరావు, భాగ్యలక్ష్మి, వాసం శ్రీనివాస్, నాగరాజు, శివాజీ, డాక్టర్ విక్రమ్, వినోద్‌కుమార్, రమేష్ కుమార్, వినయ్, కృష్ణవేణి హాజరు అయ్యారు.

కలెక్టర్‌చే కరదీపిక ఆవిష్కరణ

ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమంపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన కరదీపికను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సోమవారం సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ కరదీపిక వైద్యాధికారులకు చాలా ఉపయుక్తంగా ఉంటుందని, అన్ని కార్యక్ర మాలను విజయవంతం చేయడంలో, ప్లానింగ్ ,సిబ్బందికి శిక్షణ అందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి ,జిల్లా రెవెన్యూ అధికారి గణేష్ ,డిఎంహెచ్ ఓ డాక్టర్ ఎ అప్పయ్య, డిఆర్డిఓ మేన శ్రీను ,జిల్లా పరిషత్ సీఈవో విద్యుల్లత, హనుమకొండ పరకాల ఆర్డీవోలు నారాయణ , రమేష్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి పాల్గొన్నారు.

విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



వరి కోతలు ప్రారంభమైన దష్ట్యా సర్వీసులను యుద్ధ ప్రాతిపదికన రిలీజ్ చేయాలని సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. సోమవారం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్, హనంకొండ నక్కలగుట్ట, విద్యుత్ భవన్, కార్పొరేట్ కార్యాలయంలో 16 సర్కిళ్ల ఏడిఈ, ఏఈ కమర్షియల్‌తో సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశంలో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ కాలానుగుణంగా మంజూరు వేగవంతం చేయాలని అన్నారు. సర్కిళ్ల వారిగా పెండింగ్ ఉన్న సర్వీసుల స్థితిగతులను, వాటికీ కారణాలను కూలంకుశంగా చర్చించారు. రిలీజ్ కాకుండా ఉన్న వ్యవసాయ సర్వీసులకు ఉన్న అడ్డకుంలకు గల కారణాలను విశ్లేషించార్ ప్రతి ఒక్కరు విధిగా మంజూరులో అనుసరించాల్సిన విధానాలను పాటిస్తూ ఎప్పటికప్పుడు వాటిపై సమీక్షించుకుని క్షేత స్థాయిలో వెళ్లి మంజూరు ను వేగంగా చేయాలనీ అన్నారు. 3నెలల కంటే పెండింగ్ ఎట్టి పరిస్థితిల్లో ఉండకూడదని ఆదేశించారు. మీసేవ, టిజి ఐపాస్ దరఖాస్తులను వెనువెంటనే రిలీజ్ చేయాలనీ అన్నారు. రైతులకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రతి ఒక్కరు కంకణ బద్దులై పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ డైరెక్టర్లు శ్రీ టి .సదర్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-సుబేదారి



ప్రభుత్వ నిబంధనలు పాటించని హనుమకొండ నగరంలోని ప్రైవేటు హాస్పటలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జిల్లా కార్యదర్శి తిరుపతి,అధ్యక్షులు కిషోర్, సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు హాస్పిటల్లో అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, వైద్యం పేరుతో విపరీతంగా పైసలు వసూలు చేస్తూ దోచుకుంటున్నారని, టెస్టులు స్కానింగ్‌లో కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఓపి,ఐపీల పేర్లతో ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ పేషెంట్లను దోచుకుంటున్న ఇప్పటి వరకు ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాకాజీ కాలనీలో నివాసం ఉండే ఇండ్లలో హాస్పటల్‌ను ఏర్పాటు చేసుకొని కనీసం పార్కింగ్ స్థలాలు కూడా లేవని, జిల్లా కేంద్రంలోని ఇంత దోపిడీ జరుగుతున్న కనీసం జిల్లాస్థాయి అధికారులు పర్యవేక్షణ లేదని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ప్రైవేటు యజమాన్యాలు రెచ్చిపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా నిబంధనలు పాటించని హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కత్తిగట్టు భూమిలో దళితులకు హక్కు కల్పించాలి

హసన్‌పర్తి తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని భీమారం గ్రామ శివారులోని కత్తిగట్టు భూమిలో దళితులకు హక్కులు కల్పించాలని సోమవారం హసన్‌పర్తి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గత మూడున్నర దశాబ్దాల క్రితం(1985 ఆగస్టు 21న) ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భీమారం గ్రామంలోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన సుమారు 82కుటుంబాలకు కత్తిగట్టు ప్రాంతంలోని సర్వే నంబర్ 340, 354, 340/66 లో గల 70 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిని అర్హులైన వారి అందరికీ ఒక్కొక్క కుటుంబానికి 15గుంటల చొప్పున ఇవ్వడం జరిగిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పట్టా పాస్ పుస్తకాలు, శాశ్వత యజమాన్య పత్రాలు కూడా ఇవ్వడం జరిగిందని,ఈ భూమికి సంబందించి పహానిలో కూడా వీరు పేర్లు కలిగి ఉన్నారు.ఈ భూమిపై అప్పటినుండి ఈ కుటుంబాల వారు యజమాన్య హక్కులను కలిగి, వర్షాకాలం పంటలు పండించుకున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ భూమిలో నుండి కొందరు ఆడపడుచులకు పసుపు కుంకుమల కింద భూమి రాసి ఇవ్వడం జరిగిందని తెలిపారు.తమ పేర్లు ధరణిలో పొందుపరిచి తమకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమలో గ్రామీణ పేదల సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శి ఇల్లందుల శోభన్ బాబు, జయశంకర్ జిల్లా కార్యదర్శి సిరిపెల్లి రాజయ్య,భీమారం కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు సంగాల కోటేశ్వర్, సెక్రటరీ సంగాల పరమేష్, కోశాధికారి సంగాల పాల్ తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్

నవతెలంగాణ-శాయంపేట



యువత మత్తు పదార్థాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పరకాల ఏసిపి కిషోర్ కుమార్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం గంజాయి మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన సదస్సు ఎస్ఐ ప్రమోద్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఏసీపీ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా పాటుపడాలని అన్నారు. కౌమార దశలో మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల ఆరోగ్యం దెబ్బతిని నేర ప్రవృత్తి పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు మంచి స్నేహితులను ఎన్నుకోవాలని, చెడు స్నేహానికి ఆకర్షితులు కావద్దని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణీచంద్ర, ఎక్సైజ్ ఎస్ ఐ సులోచన, పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సాయికష్ణ, కళాశాల ప్రిన్సిపల్ కందగట్ల కోటేష్, సమన్వయకర్త గాజుల సునీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగ అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-సుబేదారి



నేడు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును పురస్కరించుకొని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ 10వ తెలంగాణ బెటాలియన్ ఎన్సిసి ఆధ్వర్యంలో సోమవారం రాజ్యాంగ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కాలేజీ నుండి కలెక్టరేట్ వరకు, కలెక్టరేట్ నుండి కళాశాల వరకు 50మంది ఎన్సిసి క్యాండిడేట్స్ నిర్వహించారు. ఈ సందర్భంగాకళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్,కళాశాల ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అత్యున్నతమైన దఢమైన ఒక గొప్ప రాజ్యాంగం అని, దాని రచనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమించి భారతదేశానికి ఒక గొప్ప దిశా నిర్దేశం చేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో కళాశాల ఫ్లైయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి ప్రసాద్ కేర్ టేకర్ నహీదా పర్వీన్ డాక్టర్ గిరి ప్రసాద్ డాక్టర్ రాజు మొదలైన ఇతర కళాశాల అధ్యాపకులు పాలు ఎన్సిసి క్యాడేట్లను అభినందించారు.

స్థానిక సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-ఐనవోలు



మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆ పార్టీ శాఖ మహాసభ బూర సుధాకర్ అధ్యక్షతన జరిగింది. దీనికి హాజరై మాట్లాడుతూ మండలంలోని అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఐనవోలు జాతర జనవరిలో ప్రారంభం కాబోతుందని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ జాతర పాలకమండలిని జాతర ప్రారంభం ముందే ప్రకటిస్తున్నాని, అలాకాకుండా ముందే అన్ని రాజకీయ పార్టీలతో పాలక మండలి ఏర్పాటు చేయాలని కోరారు.వెంటనే ఎండోమెంట్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని అన్ని రాజకీయ పార్టీలతో పాలక మండలిని నియమించాలని లింగయ్య డిమాండ్ చేశారు.

నూతన కార్యదర్శిగా నాగరాజు ఎన్నిక

ఐనవోలు సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా మడిగే నాగరాజును మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని ఎంజెఎఫ్ (మాదిగ జర్నలిస్ట్‌ల ఫోరమ్) ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్‌లో జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్‌కి వినతి పత్రం అందించారు. ముఖ్యంగా గత రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదరణ లేనందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అయినా సానుకూలంగా స్పందించి ఎంజెఎఫ్ కమిటీ సభ్యులకు ప్రభుత్వ స్థలంలో ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పుడు రాబోవు ఇందిరమ్మ పథకం వర్తింపజేసేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ హసన్ పర్తి మండల అధ్యక్షుడు సందెల రాజు, ప్రధాన కార్యదర్శి రామంచ మధుకర్, గౌరవ అధ్యక్షులు సింగారపు బాబు, రాజారపు బిక్షపతి, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, కోడేపాక శ్రీకాంత్, పోగుల రాజకుమార్, కుమార స్వామి,బొక్క రాజు,జన్ను అభిషేక్ పాల్గొన్నారు.

కుంగ్‌ఫూలో 'సెయింట్ ఆంటోనీ' ప్రతిభ

అభినందించిన సీఐ

నవతెలంగాణ-ధర్మసాగర్



న్యూ పారడైజ్ ఫంక్షన్ హాల్ కాజీపేట్ నగరంలో శనివారం నిర్వహించిన 9వ నేషనల్ లెవెల్ ఓపెన్ టు ఆల్ మార్షల్ ఆర్ట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో స్థానిక ధర్మసాగర్ సెయింట్ అంటోని హైస్కూల్ విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచి అండర్-14 స్పారింగ్ విభాగంలో ఆర్ సందీప్, కౌశిక్ గోల్డ్ మెడల్ సాధించారు. జి ఈశ్వర్ అభినవ్ సిల్వర్ మెడల్ సాధించారు. సుమిత్ బ్రాంన్ మెడల్ సాధించడంతో వారిని సీఐ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సెయింట్ అంతోని హైస్కూల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ కోచ్ దామెర మేరిని స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎలిజబెత్ రాణిలను అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై జాని పాష, సిస్టర్స్ రాజమణి,సిస్టర్ ఫాతిమా రాణి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే 'చల్లా' పరామర్శ

నవతెలంగాణ-పరకాల టౌన్



మండలంలోనిపోచారం గ్రామ మాజీ సర్పంచ్ పెండ్లి బాపురెడ్డి తల్లి పెండ్లి శాంతమ్మ ఇటీవల మృతి చెందింది.కాగా విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, యువజన నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రారంభమైన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలు

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని తహరాపూర్ గ్రామంలోని శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు కాసుల చంద్రశేఖర శాస్త్రి, గోపి కష్ణ శర్మ, కొండే నారాయణ దత్తు శర్మ, జన్మంచి నాగరాజు శర్మ, గూడ రాఘవేంద్ర శర్మ లు వేదమంత్రోచ్చారణల మధ్య గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య మేళనం, ప్రాశనం, దీక్ష కంకణ ధారణం, అఖండ దీపారాధనం, నవగ్రహ మండల రచనం, అగ్ని ప్రతిష్ట స్థాపిత దేవత హవనములు, జలాదివాసం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పున్నం పురుషోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ జిన్నా రాజేందర్, పరకాల ఏఎంసీ మాజీ డైరెక్టర్ నిమ్మల మహేందర్, నాయకులు పాకాల ప్రతాపరెడ్డి, బడుగు రవీందర్, ఆదిరెడ్డి, సదానందం, రమేష్, పున్నం రామ్‌రెడ్డి, సునీల్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల కార్యవర్గ సమావేశం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి పశ్చిమ నియోజక వర్గం కమిటీని సోమవారం హనుమకొండలో ఎండీ, నైమొదీన్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు తెలంగాణ ఉద్యమకారుల హక్కులు బీఆర్ఎస్‌లో ఉద్యమకారుల పాత్రపై చర్చించుకున్నారు. కార్యక్రమంలో ఎండీ నైమొదీన్, ఉడుతల సారాగపని .నార్లగిరి రమేష్,మట్టపల్లి రమేష్ ,ఎండీ ఆఫ్జాల్ ,గబెట శ్రీను ,ఎండీ హుసన్ బోయిని విజయకుమార్ సుర శ్రీనివాస్ యాదవ్ విజధర్ వెంకన్న, మునీర్ మూతిక రాజు యాదవ్, మహంధర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి దేవాలయ అర్చకులుగా నరేష్



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి దేవాలయ అర్చకులుగా ముసునూరి నరేష్‌ను నియమించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ సోమవారం తెలిపారు. దేవాలయ అర్చకులుగా పనిచేసిన శ్రీ గోవర్ధన దుర్వాసుల చార్యులకు అనారోగ్య రీత్యా ఆలయ కమిటీ సభ్యుల తీర్మానం మేరకు నరేష్‌ను నియమించినట్లు తెలిపారు. అదేవిధంగా గణపురం మండల కేంద్రానికి చెందిన రంగు పుష్పలత ముక్తేశ్వర్ దంపతులు ఆలయ నైవేద్యానికి బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఉచితంగా నోటు పుస్తకాలు వితరణ



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ జెడ్పీటీసీ ఐత కోమల రాజిరెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులకు నోటు పుస్తకాలను, ఎక్కాల పుస్తకాలను కాంగ్రెస్ నాయకులు సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భవిష్యత్తులో కూడా పాఠశాలకు తన వంతు సహాయాన్ని అందిస్తామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వల్లెంకుంట కాంప్లెక్స్ హెచ్ఎం సుదర్శనం, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగిడి సమ్మయ్య ఫిషరీస్ జిల్లా డైరెక్టర్ జంగిడీ శ్రీనివాస్, ఎడ్లపల్లి మాజీ సర్పంచ్ పోచయ్య బూత్ కమిటీ కార్యదర్శి లక్ష్మిరాజు, తాళ్ళ లచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు గంగరాజు పాల్గొన్నారు.

రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని అమ్ముకోవాలి

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని అమ్ముకోవాలని, దళారులకు పత్తి అమ్మి మోసపోవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం భూపాల పల్లి శివారులోని కుందూరుపల్లిలో యంఎస్ఆర్ పత్తి మిల్లు లో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కొరకు ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్‌లో ధరలు పడి పోతున్న సందర్భంలో పత్తికి మద్దతు ధర అందించేందుకు సీసీఐ కేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. క్వింటాల్ పత్తికి రూ.7521 అందిస్తున్నదని తెలిపారు. సీసీఐ నిర్వాహకులు లింగారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం కిషన్, కౌన్సిలర్లు రవీందర్, నారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

పటిష్ట చర్యలు చేపట్టాలి



ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి మైనింగ్, భూ గర్భజలశాఖ, రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ శాఖల అధికా రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా లోని వా గుల నుండి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తర లిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించా రు. గ్రామా లలో ఇంటి నిర్మాణాల కోసం ఇసుక అవసరమైతే స్థానిక పం చాయతీ సెక్రటరీల ద్వారా రసీదు పొంది ఇసుక తరలించా లన్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలనుండి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఉంటుందని అన్నారు. నిర్దేశించిన సమయం త దుపరి రవాణా చేస్తే వాహనాలు సీజ్ చేయాలని ఆదేశిం చారు. పంచాయితీ కార్యదర్శులు ఇసుక అనుమతులపై రిజిస్టర్ మెయింటెయిన్ చేయాలని పేర్కొన్నారు. పోలీసు, రెవెన్యూ, మైనింగ్ తదితర శాఖల అధికారులు తనిఖీలు చేపట్టి అను మతులు లేని వాహనాలను అదుపులోకి తీసుకోవాలన్నారు. డీపీఓ నారాయణరావు, మైనింగ్ ఏడీ జయ రాజ్, భూగర్భజలశాఖ ఏడీ శ్రీనివాసరావు, ఆర్డిఓ మంగిలా ల్, డీఎస్పీ సంపత్ రావు, తహసీల్దార్లు, సీఐలు పాల్గొన్నారు.



ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నిచ్చి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజా దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి కూడా జిలా దరఖాస్తులు పరిష్కరించి ప్రజావాణి వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేక నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 54మంది దరఖాస్తులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయ లక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, తదితరులు పాల్గొన్నారు.

సివిల్ వివాదాలను కోర్టుల్లో పరిష్కరించుకోవాలి

● జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

సివిల్ వివాదాలను కోర్టుల్లో పరిష్కరించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన 18 ఫిర్యాదులు స్వీకరించి, వాటిని చట్టప్రకారం పరిష్క రించాలని సంబధిత పోలీస్ అధికారులను అదేశించారు. అలాగే ప్రజల ఫిర్యాదులను పెండింగ్ ఉంచరాదని, వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నా రు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్‌శాఖ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు



వే-బిల్స్, ట్రాన్సిట్ ఫారాలు జారీ చేయాలి

● జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కష్ణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

ఇసుక రవాణా లో వే-బిల్స్, ట్రాన్సిట్ ఫారాలు జారీ చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ నేతృత్వంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, విద్యుత్, మెగా ప్రాజెక్టు అధికారులతో కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన 60వేల మెట్రిక్ టన్నుల ఇసుక సరఫరాకు ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రతిపాదనల మేరకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, ఇందుకు ప్రతిపాదనలు త్వరితగతిన పంపించాలని తెలిపారు. భూ సేకరణ పూర్తి చేసిన ప్రాంతాల్లో వెంటనే పనులను ప్రారంభించాలని ఆదేశించారు. వచ్చే నెల 5వ తేదీన డ్రై రన్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఇరిగేషన్ ఈఈ యాదగిరి, మైనింగ్ ఏడి జయరాజ్, విద్యుత్‌శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, ఆర్డిఓ మంగిలాల్, మెగా ప్రాజెక్టు ఏజీఎం వైవి రావు, పాషా తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా నమోదు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే డేటా నమోదులో ఎలాంటి. పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలల్లో జరుగుతున్న డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలసి తనిఖీ చేసి డేటా భద్రత పాటించాలని తెలిపారు. ఏదేని సమాచారం బయటికి వెళ్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సూపర్ వైజర్లు పటిష్' పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నమోదుల అనంతరం ఎంపీడీఓ కార్యాలయాల్లో భద్రపరచాలని తెలిపారు. సూపర్ వైజర్లు, నోడల్ అధికారులు తరచుగా తనిఖీలు చేస్తూ ప్రక్రియ పారద ర్శకంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు పేర్లు, ఫోన్ నంబర్లు కూడా నమోదు చేయాలని సూచించారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎఫ్ఏక్యూ ధాన్యం కొనుగోలు చేయాలని, రైతులకు డబ్బులు చెల్లింపు కోసం వెంటనే ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి విజయ్ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం గణపురం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అధికారులు రైతులకు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించాలన్నారు. 17 శాతం తేమ వచ్చిన ధాన్యం కొనుగోలులో జాప్యం చేయొద్దని కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలను ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడితే కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలే భాద్యత ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకు పంపాలన్నారు. ధాన్యం రవా ణా సమాచారం మిల్లర్లుకు ఇవ్వాలని అన్నారు. రైతులు ధాన్యంతో పాటు బ్యాంక్ పాసు బుక్, పట్టాదారు పాసు బుక్, ఏఈఓ ద వీకరణ, ఆధార్ కార్డు జిరాక్స్ తేవాలని సూచించారు. ధాన్యం రావడం ప్రారంభమైందని తగు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యం బస్తాలు గుర్తు పట్టేందుకు వీలుగా ఎరుపు,ఆకుపచ్చ రంగులు గుర్తులు వేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, పీఏసీఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, వైస్ చైర్మన్ సిరిగినేని బాబు రావు, డైరెక్టర్ పూజారి రాజేందర్, సీఈఓ పుట్ట సురేష్, రవీందర్ రెడ్డి, వైనాల వెంకటేశ్వర్లు, ఆలూరు మొగిలి, దుర్గం రవి తదితరులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక సదస్సులు విజయవంతం చేయాలి

● జిల్లా కార్యదర్శి వేల్పుల రాజు

● పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జన విజ్ఞాన వేదిక సదస్సులు విజయవంతం చేయాలని జేవీవీ జిల్లా కార్యదర్శి వేల్పుల రాజు కోరారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జన విజ్ఞాన వేదిక గోడప్రతిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేల్పుల రాజు మాట్లాడుతూ... జీవులు తమ లక్షణాలను పూర్వ జీవుల నుంచి పొందుతాయని, జీవ పరిణామ క్రమంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మార్పు చెందుతాయన్నారు. చార్విస్ డార్విన్ ప్రతిపాదించిన ఈ సిద్ధాంతం ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి పొందిందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందిన తర్వాత జీవపరిణామ సిద్ధాంతం మరింతగా ఆధారాలతో బలపడిందని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ పేర్కొన్నారు. చార్లెస్ డార్విన్ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు, దీవులు సందర్శించి అక్కడ ఉన్న వివిధ రకాల జీవులను పరిశీలించి, ఆ ప్రాంతంలో ఒకే జాతికి చెందిన జీవులలో ఉన్న వైవిధ్యాలని గుర్తించారన్నారు. అక్కడ దొరికిన శిలాజలను సేకరించి వాటిపై అనేక పరిశోధనలు జరిపి 1859 నవంబర్ 24న "జీవుల పుట్టుక జాతుల ఆవిర్భావం ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్ అనే పుస్తకాన్ని రచించారాన్నరు. తెలంగాణ రాష్ట్రంలో నేటి నుండి ఫిబ్రవరి 28 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సదస్సులు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఆర్థిక కార్యదర్శి బొట్ల కుమార్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు నక్క తిరుపతి, రామయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

● మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్



నవతెలంగాణ - ములుగు

సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, వంట కార్మికుల అక్రమ తొలగింపును నిరోధిస్తూ జీఓ విడుదల చేయాలని, వంట కార్మికులకు ఇస్తామన్న రూ.10 వేల వేతన హామీని అమలు చేయాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ కోరారు. యూనియన్ ములుగు జిల్లా సమితి సమావేశం గున్నాల రాజకుమారి అధ్యక్షతన సోమవారం రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో నిర్వహించారు. జంపాల రవీందర్ హాజరై మాట్లాడుతూ 22 సంవత్సరాలుగా స్వంత డబ్బులు పెట్టి పాఠశాలలో వంటలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. సంవత్సర కాలంగా కోడి గుడ్ల బిల్లులు, అల్పాహారం బిల్లులు,9,10, తరగతుల విద్యార్థులకు సంబంధించిన బిల్లులు, అయిదు నెలలుగా వంట బిల్లులు పెండింగులో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జీలకు మార్కెట్లో పెరిగిన ధరలకు చాలా వ్యత్యాసం ఉన్నదన్నారు. దీంతో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాలు ఎలా అందిస్తారన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి మెనూచార్జీలు తరగతితో సంబంధం లేకుండా ప్రతీ విద్యార్థికి రూ.25 చెల్లించాలని కోడిగుడ్లు, గ్యాస్, ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. చేయని తప్పులను చేసినట్లు చూపించి కార్మికులను తొగించకూడదన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం లోని సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, డీఈఓ కార్యాలయాల సూపరింటెండెంట్‌కు వినతిపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ముత్యాల రాజు, తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జనగాం రజిత, ప్రధాన కార్యదర్శి దాసరి సరోజన, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి సభ్యులు కుడుముల సమ్మక్క, సరోజన, పౌర రాధ, మాలగాని కమలక్క, లావణ్య, పద్మ లలిత, కౌసల్య,ఆసరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

2వ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

● డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ధర్నా




నవతెలంగాణ - ములుగు

వైద్య ఆరోగ్యశాఖలో 2000 నుండి పనిచేస్తున్న 2వఏఎన్ఎంలను ఎలాంటి రాత పరీక్ష లేకుండానే యధావిధిగా రెగ్యులరైజ్ చేయాలని వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త డీఎంహెచ్ఓ కార్యాలయాల ముందు ధర్నాలో భాగంగా సోమవారం ములుగు జిల్లా డీఎంహెచ్ఓ కార్యాలయం ముం దు ధర్నా చేపట్టారు. అనంతరం డీఎంహెచ్ఓ గోపాల్‌రావుకి వినతిపత్రం అం దించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయ కులు మంజుల, జమునారాణి మాట్లాడుతూ 20 ఏళ్లగా కనీస వేతనాలు, చట్ట బద్ధమైన సౌకర్యాలు కల్పించాలని నిరవధిక సమ్మెలు ఆందోళన పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు 2023 సెప్టెంబర్ 2న సెకండ్ ఏఎన్ఎంల సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో కమిటీని వేసినా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 డిసెంబర్ 29న ఏఎన్ఎంలకు కూడా రాత పరీక్ష ఉంటుందని ప్రకటిం చడంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు. రాత పరీక్ష లేకుండా రెగ్యులరేషన్ చేయాలన, సర్వీస్ వెయిటేజ్ 50 మార్కులు ఇవ్వాలని, వయోపరిమితి ఎత్తివేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇచ్చి వారి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో తిరుమల, నాగరాణి, సులోచన, సీతమ్మ, సమ్మమ్మ, సారమ్మ, ఎర్రమ్మ, భాగ్య, మమత, కౌసల్య, ఉషా, నర్సమ్మ తిరుపతమ్మ కల్పన, సుజాత తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల మండల యాదవ సంఘం ఎన్నిక

● అధ్యక్షులు మాదం కొమురయ్య




నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల కేంద్రంలో యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు పోతన వేన అయిలయ్య యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల యాదవ కుల సంఘం నాయకులు కలిసి నూతన యాదవ సంఘం ఏర్పాటు చేసుకు న్నారు. రాఘవాపూర్ గ్రామానికి చెందిన మాదం కొమురయ్యను అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం మాదం కొమురయ్య మాట్లాడుతూ యాదవ కులస్తులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అధ్యక్షులుగా మాధం కొమురయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా తొడేటి కుమార్,దాసరి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా కుర్రే మల్లయ్య, అంబుల కుమార్, కార్యదర్శిగా మద్దెల కుమార్, బూర్గుల లక్ష్మయ్య, కోశాధికారిగా ఎడ్ల రమేష్, సంయుక్త కార్యాధర్శిగా అరేపల్లి తిరుపతి, ముఖ్య సలహాదారులుగా బండారి చేరాలు, నూనెటి రాజు, సభ్యులుగా పాక చేరాలు, నానవేని కిరణ్, గాజు కుమార్, మూడెత్తుల సదయ్య, గజ్జి రమేష్, బండి సాంబమూర్తి, బండి రమేష్, చిన్నల మల్లయ్య, నేతుల అయిలయ్య, ఈరవేణి కుమారస్వామిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సోమనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేష్ మరియు యాదవ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

అమృత్ సరోవర్ వేడుకలు ఘనంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

నవంబర్ 26, 2024న భారత రాజ్యాంగ దినోత్సవం, ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు అన్ని గ్రామ పంచాయితీలు, జిల్లాలోని అన్ని అమృత్ సరోవర్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అవుతున్న సందర్భంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నవంబర్ 26న అన్ని గ్రామ పంచాయతీల్లో గుర్తించిన ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించాలని తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన గ్రామ పంచాయతి కార్యదర్శులకు సన్మానాలు చేయాలని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీలలో ఉపాధిహామీ లో అత్యధిక రోజులు పని చేసిన వ్యక్తులను గుర్తించి సత్కరించాలన్నారు. పరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణలో కీలక పాత్ర పోషించిన పారిశుధ్య కార్మికులకు, గ్రామ పంచాయితీల నర్సరీలు నిర్వహణ, హరితహారం కార్యకలాపాలలో విస్తృతంగా పాల్గొన్న వ్యక్తులను గుర్తించి సన్మానించాలన్నారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రభుత్వ అధికారులతో సహా స్థానిక ప్రజల భాగస్వామ్యంతో అన్ని అమృత్ సరోవర్ సైట్‌లలో ప్రత్యేక వేడుకలు నిర్వహించాలని తెలిపారు. నవంబర్ 26 న ఉదయం 11 గంటలకు రాజ్యాంగ పీఠికను చదవడం, పీఠిక భావజాలాన్ని కమ్యూనిటీ గ్రూపులు మరియు ప్రభుత్వ అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో అన్ని అమృత్ సరోవర్ ప్రదేశాలలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, ఆర్డిఓ మంగీలాల్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే జీఎస్ఆర్ పూజలు

నవతెలంగాణ- గణపురం

మండలంలోని బుద్దారం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు కార్తీక మాసం చివరి సోమవారం దేవాలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర



నవతెలంగాణ - ములుగు

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరి ష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 31 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్(రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జీ, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంపత్‌రావు, ఆర్డీఓ వెంకటేష్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ ఎస్ గోపాల్‌రావు, సీపీఓ ప్రకాష్, డీడీ పోచం, డీసీఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డీఈఓ పాణిని, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

న్యాస్ పరక్-2024 సర్వేను విజయవంతం చేయాలి

● జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని



నవతెలంగాణ- ములుగు

దేశవ్యాప్తంగా డిసెంబర్ 4 న నిర్వహించబడుతున్న న్యాస్ పరాక్-2024 సర్వే నిమిత్తం ములుగు జిల్లాలోని ఎంపిక చేయబడిన 70 పాఠశాలలకు గాను అబ్జర్వర్లకు ఆదర్శ పాఠశాల బండారుపల్లిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు జి పాణిని తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ములుగు జిల్లాలో ఎంపిక చేయబడిన పాఠశా లల్లో సర్వే ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. సర్వేను విజయవంతం చేయాలన్నారు. 4వ తేదీన యాజమాన్య పాఠశాలల్లో నిర్వహించబడే సర్వేకు అందరూ ప్రధానోపాధ్యాయులు అబ్జర్వర్లకు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు సహ కరించాలని అన్నారు. సర్వే నిర్వహించే రోజు ఉపాధ్యాయులకు సెలవు మం జూరు చేయకుండా విద్యార్థులు 100 శాతం హాజంయ్యేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అన్నారు. న్యాస్ పరక్-2024 జిల్లా కోఆర్డినేటర్ ఇ. సూర్యనా రాయణ, సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి, ప్రభుత్వ పరీక్షల ని యంత్రణ అధికారి అప్పని జయదేవ్, డీఈఓ కార్యాలయ అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ సైకం శ్రీనివాస్ రెడ్డి, రిసోర్స్ పర్సన్లు సోమారెడ్డి, సూర్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపల్ దేవకీదేవి, 70 మంది అబ్జర్వర్లు, రిజర్వ్ స్టాఫ్ హాజరయ్యారు.

ధూమపానం ఆరోగ్యానికి హానికరం

వైద్యాధికారి అభినవ్



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ధూమపానంతో ఆరోగ్యాలు చితికి పోవడమే కాకుండా భవిష్యత్తులో వారు అనేక రోగాల బారిన పడతారని కన్నాయిగూడెం పిహెచ్‌సీ వైద్యాధికారి అభినవ్ తెలిపారు. మండలంలోని చిన్న బోయినపల్లి ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో సోమవారం సమావేశమయ్యారు. టొబాకో ఫ్రీ అవేర్నెస్ పై అవ గాహన కల్పించారు. పొగాకుతో తయారయ్యే గుట్కా పాన్ పరాగ్ బీడీ సిగరెట్ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయన్నారు. ఊపిరితిత్తుల సమస్యలు నరాల బలహీనత చివరికి క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అన్విష ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, అస్పిరేషన్ బ్లాక్ కోఆర్డినేటర్ రవిష్, హెల్త్ సూపర్వైజర్ రమణ కుమారి, హెల్త్ అసిస్టెంట్ భాస్కరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కరాటేలో రాణిస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



మండల కేంద్రంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యా ర్థులు జాతీయ స్థాయి కరాటే క్రీడలకు ఎంపికైనట్లు కోచ్ అబ్బు సోమవారం తెలిపారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో చా మర్తి ఐశ్వర్య బానోతు అన్వేష గూడూరి హర్షవర్ధన్ కరాటే లో గెలిచి బంగారు పథకాలు సాధించారు. డిసెంబర్ 9 నుండి 15 వరకు ఢిల్లీలో జరగబోయే 68వ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ క్రీడలకు వెళ్తున్నట్లు తెలిపారు. సబ్ జూనియర్స్ లో వసంత విశాల్ సాయి జాతీయస్థాయి క్రీడలకు ఎంపికయ్యాడన్నారు.

ఇంటింటి సర్వే ఫామ్స్ ఆన్లైన్ చేయాలి

● డీఆర్‌డీఓ పీడీ నరేష్



నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే ఫామ్స్ లో త్వరగా ఆన్లైన్ చేయాలని డీఆర్‌డీఓ పీడీ నరేష్ అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న సమగ్ర సర్వే ఆన్ లైన్ కౌంటర్ల ను ఎంపీడీవో ఎల్ భాస్కర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆపరేటర్ రోజుకు 20 ఫామ్స్ చొప్పున ఆన్లైన్ చేయాల న్నారు. గణపురం మండలంలో సర్వే పూర్తైందని అన్నారు. ఆన్లైన్ త్వరగా పూర్తి అయితే మొదటి స్థానంలో గణపురం ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్‌బీఎం జిల్లా అధికారి వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ శ్యామ్. ఇన్‌చార్జి ఏపీఓ రాజు, పంచాయతీ కార్యదర్శి విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం

కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

గ్రీవెన్స్‌డే సందర్భంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న మిగిలిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యలపై నేడు (42) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డిఆర్‌డిఓ వసంత, డీఈవో రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతీ, డీడబ్ల్యూవో ఫ్లోరెన్స్, డీఏవో రామారావునాయక్, డీపీవో స్వరూప, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ (ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

డిసెంబర్ 27,28 తేదీల్లో జిల్లా మహాసభలు

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు



నవతెలంగాణ-జనగామ

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో డిసెంబర్ 27, 28 తేదీలలో జరిగే సీపీఐ(ఎం) పార్టీ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేసేందుకు ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశానికి మండల కమిటీ సభ్యులు కాసాని పుల్లయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ జిల్లాలో ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పార్టీ నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, సమరశీల భూ పోరాటాలు నడుపుతున్న పార్టీ సీపీఐ(ఎం) పార్టీ అని తెలిపారు జిల్లాలో మద్యం ఏరులై పారుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మామూళ్ల మత్తులో ఉన్న జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులను మేల్కొల్పి బెల్టు షాపులను అరికట్టాలని జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని నడుపుతున్న పార్టీ సీపీఐ(ఎం) అని అన్నారు. పది రోజులలో బెల్టు షాపులను అరికట్టకుంటే జిల్లాలో ఉన్నటువంటి నాలుగు ఎక్సైజ్ శాఖ కార్యాలయాలను ప్రజలచే ముట్టడించి స్తంభింప చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు గ్రామాలలో స్థానికంగా పేరుకుపోయిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో క్షేత్రస్థాయిలో సీపీఐ(ఎం) పార్టీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ప్రజా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. డిసెంబరు 27 28 తేదీలలో స్టేషన్ ఘనపూర్ నియోజవర్గ కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభల జయప్రదం కోసం అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మండల కమిటీ సభ్యులు మైలారపు వెంకటేశ్వర్లు, కడారి ఐలయ్య, మంచాల మల్లేష్, నామాల యాదగిరి పొదల లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేజీకేఎస్ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

పభుత్వం ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలి

కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ



నవతెలంగాణ-జనగామ

ఈనెల 30వ తేదీన జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించే కళ్ళు గీత కార్మిక సంఘం వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణ పిలుపునిచ్చారు. ఈనెల 30న జనగామ జిల్లా కేంద్రంలో గాయత్రి గార్డెన్స్ లో జరిగే కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవ ఏర్పాట్లను సోమవారం వెంకటరమణ పరిశీలించారు. ఈసందర్భంగా కళ్ళు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామాలలో మద్యం ఏరులై పారుతుందని, దీంతో పేద మధ్యతరగతి ప్రజలు అధికంగా తాగి ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా నష్టపోతున్నారన్నారు. వెంటనే బెల్టు షాపులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో బెల్ట్ షాపులు తొలగించాలని, ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలని, సమాజంలో పెరిగిపోతున్న నేర ప్రవృత్తిని అరికట్టాలని సీపీఐ(ఎం) జనగామ జిల్లా కమిటీ చేస్తున్న పోరాటాన్ని అభినందించారు. ఈసమావేశంలో కేజీ కేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి, కార్యదర్శులు, బాల్నె వెంకట మల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు చట్ల ప్రభాకర్, కనకటి రాజయ్య, కమిటీ సభ్యులు పరిధిల భాస్కర్ , జొన్నగోని శ్రీనివాస్ బసవగాని మహేందర్, బండపల్లి శంకరయ్య మార్క ఉపేందర్, బైరగోని వెంకటయ్య, బుసిగంపల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పత్తి మిల్లులో.. అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం లోని నెల్లుట్ల సమీపంలో తాజ్ సైలానీ పత్తి మిల్లులో సోమవారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పత్తి మిల్లు ప్రమాదవశాత్తు ఒకసారి గా మంటలు చెలరేగాయని స్థానికులు తెలిపారు. ఫైరింజన్ కు సమాచారం ఇవ్వడంతో మంటలను అదుపులోకి తెచ్చారు. సంఘటనా స్థలానికి తహశీల్దార్ అండాలు, జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్, వైస్ చైర్మన్ శివకుమార్, డైరెక్టర్ మోహన్, కార్యదర్శి సందర్శించి పరిశీలించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి..

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన నర్సింగ సురేష్ (30) ట్రాకర్ డ్రైవర్ బోల్తా పడి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. సోమవారం పొలం దున్నేందుకు వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు బోల్తా కొట్టిందని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపారు.

సజావుగా డేటా ఎంట్రీ ప్రక్రియ: కలెక్టర్

నవతెలంగాణ- జనగామకలెక్టరేట్



ఇంటింటి సర్వే డాటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ విద్వాన్ భాషా షేక్ సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మీడియా కేంద్రం, జీ6, జీ5/ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన బచ్చన్నపేట, నర్మెట్ట, దేవరుప్పుల మండలాల సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఆన్ లైన్ కంప్యూటరీకరణ కేంద్రాన్ని ఆయన సందర్శించి, డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. సర్వర్ పనితీరు గురించి సంబంధిత అధికారులని ఆడిగి తెలుసుకున్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన అదనపు కంప్యూటర్‌లను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు చేయరాదన్నారు. ప్రతి కుటుంబం సమగ్ర వివరాలను క్షుణ్ణంగా, సజావుగా నమోదు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఈ- డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ కుట్ర..

రూ.5వేల పేరుతో రైతులను మోసం చేసిన బీఆర్ఎస్

బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్

బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలి

ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తాం

మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో

ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే

డాక్టర్ రామచంద్రునాయక్

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ కుట్ర చేస్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రు నాయక్ విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో గల ఐలమ్మ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్‌తో కలిసి విప్ రామచంద్రు నాయక్ మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు, అవమానాలు, నిర్బంధాలు ఎదుర్కొన్నారన్నారు. రైతులకు రైతుబంధు పేరుతో ఎకరాకు రూ.5 వేలను ఎరగా చూపి రైతులకందే రాయితీలు అన్నింటిని రద్దు చేశారని ఆరోపించారు. వ్యవసాయ రంగానికి ఉపయోగపడే ప్రతి వస్తువుపై గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాయితీని అందజేసిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం రాయితీని రద్దు చేసి రైతులను మోసం చేసిందని విమర్శించారు. బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పని



చేస్తుందని గుర్తు చేశారు. గరీబీ హటావో పేరుతో ఇందిరా గాంధీ సుపరిపాలన అందించిందని, సాంకేతిక విప్లవానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ బీజం వేశారని తెలిపారు. భారత్ జోడోయాత్ర పేరుతో రాహుల్ గాంధీ నిర్వహించిన పాదయాత్రలో కులగణనతోనే మార్పు సాధ్యమని స్పష్టం చేసి, సీఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కులగణనకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. డిసెంబర్ నాటికి మహిళలకు రూ.2500లతో పాటు వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు నాలుగు వేల పెన్షన్ అందిస్తామని తెలిపారు. రూ.18 వేల కోట్లతో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని, రెండు లక్షల పైబడి ఉన్న రైతులకు డిసెంబర్ నాటికి రుణమాఫీ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పది నెలల్లో 53 వేల ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించడంతోపాటు సన్న రకం ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తూ దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపారన్నారు.



ఆడబిడ్డలకు పెద్దపీట: ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో సీఎం రేవంత్‌రెడ్డి ఆడబిడ్డలకు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యువతను మత్తుకు బానిసలను చేసిన ఘనత కెసిఆర్‌కు దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహవసరాల విద్యుత్ వినియోగానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనే యువకులు, గిరిజనులు బిఆర్ఎస్‌ను పాతాళానికి తొక్కారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేసేందుకే పర్యటనలు చేస్తున్నారని, దిక్కుమాలిన పర్యటనలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి గిరిజనులు వెన్నంటి ఉంటారని, అదే స్ఫూర్తితో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా గిరిజన మహిళకు అవకాశం కల్పించామని తెలిపారు. 40 ఏళ్లుగా పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని, తాడోపేడో తేల్చుకుందామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసి కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు దక్కుతుందన్నారు. అబద్ధాల కళాశాలకు కేసీఆర్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కుట్రలకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాడని గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ విమర్శించారు. అంతకు ముందు డబ్బు చప్పుళ్లతో, గిరిజన మహిళలు నృత్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. గిరిజన మహిళలతో కలిసి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి నీత్యం చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావుడియా మంజుల భాస్కర్‌నాయక్, వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, మాజీ ఎంపీ ధరావత్ రవీంద్రనాయక్, పీసీసీ సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్, తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జాటోతు హమ్యా నాయక్, మండలాల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, నల్ల శ్రీరాములు, ధారావత్ సురేష్ నాయక్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, తొర్రూర్ సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత, డీఎంవో నరేంద్ర, ఐలమ్మ మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, కామారపు సునీల్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తం.. చిల్పూర్ గుట్ట వెంకన్న ప్రాశస్త్యం..!

మాజీ ఉప ముఖ్యమంత్రి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ఆలయ నూతన

పాలకమండలి ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రమణీయమైన ప్రకృతి ఒడిలో కొలువుదీరిన చిల్పూర్ గుట్ట శ్రీబుగులు వెంకటేశ్వరస్వామి ప్రాశస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తం చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం చిల్పూర్‌గుట్ట నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొనగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేను స్వాగతం పలికారు. పాలక మండలి ధర్మకర్తల కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సభ్యులు ఎనగందుల రత్నాకర్‌రెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, గోలి రాజశేఖర్, గణగోని రమేష్, చల్లా వెంకటరమణాదేవి, పుల్యాల నారాయణరెడ్డి, మోతే



మహేష్, తాళ్లపల్లి బుచ్చయ్య, కొలిపాక రాజు, చెట్యూరి రవి, పులికాసి రాజయ్య, ఎడమ అశోక్‌లతో దేవాదాయ శాఖ ఈఓ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే చిల్పూర్ శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. నూతన పాలకమండలికి, కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు, వసతులు కల్పించాలన్నారు. ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. దేవస్థానాన్ని గొప్పగా తీర్చిదిద్దాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. దేవాలయ అభివృద్ధికి నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఆలయ ప్రతిష్టతకు భంగం కలగకుండా పవిత్రతను కాపాడాలని, ఆలయ పరిసర ప్రాంతాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామంలో నిర్వాహకులు బాస్కుల వివేక్ స్వయం ఉపాధికై ఏర్పాటు చేసుకున్న వివేక్ ఫ్యామిలీ దాబాను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నాయకులు నరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, ఎఎంసీ డైరెక్టర్ మారపాక వసంత్, ఐలపాక శ్రీనివాస్, గాండ్ల రాజు, బాస్కుల నాగరాజు, సమ్మయ్య, సామ్యేల్, చేపూరి కుమార్, రాజేష్, రఘు, రామచంద్రం, బాబు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం అమలును అధికారులు పర్యవేక్షించాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

నవతెలంగాణ-జనగాంకలెక్టరేట్:



జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, ఆస్పత్రుల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలును పర్యవేక్షించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై డేటా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో వేగం పెంచాలని, అందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్‌ను ప్రణాళికాబద్ధంగా రూపొందించుకొని, ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వారం లోగా (ఈ నెలాఖరు వరకు) నమోదు ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, ఆస్పత్రుల్లో అందిస్తోన్న మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించేందుకు డిస్ట్రిక్ట్ ఫుడ్ సేఫ్టీ కమిటీ (జిల్లా ఆహార భద్రత కమిటీ) లను ఏర్పాటు చేశామని, అందుకు గాను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), (రెవెన్యూ) లతో కలిసి రెండు కమిటీలుగా (స్థానిక సంస్థలు) కమిటీలో డీపీఓ, డీఎం సీఎస్, జెడ్పీ సీఈవో, జీసీడీఓ సభ్యులుగా ఉంటారని, (రెవెన్యూ) కమిటీలో డీఎల్‌పీఓ, డీసీఎస్‌ఓ, డిప్యూటీ జెడ్పీ సీఈఓ, జిల్లా కో-ఆర్డినేటర్‌లు సభ్యులుగా ఉన్నారన్నారు. ఒక్కో కమిటీకి ఆరు మండలాల చొప్పున (స్థానిక సంస్థలు) కమిటీకి జనగామ, లింగాల ఘనపురం, బచ్చన్నపేట, నర్మేట, తరిగొప్పుల, రఘునాథపల్లిలను కేటాయించగా, (రెవెన్యూ) కమిటీకి పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, జఫర్‌గడ్ చిల్పూర్, ఘనపూర్(స్టేషన్) లను కేటాయించామని వివరించారు. ఈమేరకు ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును నిత్యం పర్యవేక్షించాలని తెలిపారు. ఈసమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఆర్‌డీఓ వసంత, డీఈఓ రాము, డీపీవో స్వరూప, డీఏఓ రామారావునాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇప్పగూడెంను.. అభివృద్ధి చేసుకుందాం..

రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలి

ప్రత్యేక గ్రామసభలో ఎమ్మెల్యే పలు హామీలు

మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఇప్పగూడెం గ్రామాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకుందామని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం అధికారులు, ప్రజలతో కలిసి గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. పలువురు గ్రామస్థులు సమస్యలపై ఏకరువు పెట్టారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు ఉండాలే తప్ప అన్ని రాజకీయ పార్టీలు గ్రామాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ముందుగా 4ఎల్‌పి కెనాల్ పునరుద్ధరించి సాగునీరు అందిస్తానన్నారు. ఘన్‌పూర్ నుంచి పాలకుర్తి ప్రధాన రహదారి వెడల్పుతో పాటుగా, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని, అంతర్గత రోడ్లు ఆరింటిని సీసీతో పాటు ప్రజలకు అనువైన నిర్మాణం చేపట్టాలంటే గ్రామస్థులు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎస్సీ కమ్యూనిటీ భవనం, మహిళలకు కడియం ఫౌండేషన్ సహకారంతో 10కుట్టుమిషన్లు ఇప్పిస్తానని, ఇప్పగూడెంలో రాజకీయ చరిత్రను గుర్తుంచుకునేలా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ



విజయశ్రీ, పీఆర్ డీఈ రాజగోపాల్, ఏఈ రామక్రిష్ణ రావు, ఈజీఎస్ ఏపీఓ ప్రేమయ్య, పంచాయితీ కార్యదర్శి సంతోష్, అన్ని పార్టీల నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా మంజులనాయక్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-పాలకుర్తి



చాకలి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా మండలంలోని పెద్దతండ(కె) గ్రామానికిచెందిన లావుడియా మంజుల నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మార్కెట్ క మిటీ ఆవరణలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అనంతరం మార్కె ట్ కమిటీ కార్యాలయంలో గల చైర్‌పర్సన్ చాంబర్‌లో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన మంజుల నాయకులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి నరేంద్ర, మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్, మార్కెట్ డైరెక్టర్లు గోనె అశోక్, మెతుకు రాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మండల సమాఖ్య ప్రతినిధులు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలుగు రాష్ట్రాల స్వయం సహాయక సమాఖ్య సభ్యులకు జాతీయ స్థాయి పురస్కారాలు లభించిన నేపథ్యంలో రఘునాథపల్లి మండల సమాఖ్య ప్రతినిధులు సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఇతర అధికారులను కలిశారు. మండల సమాఖ్య జాతీయస్థాయిలో సౌత్ జోన్‌లోనే ప్రథమ బహుమతి గెలుపొందడం పట్ల కలెక్టర్ ఆ ప్రతినిధులను శాలువాలు కప్పి అభినందించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజాపాలన విజయోత్సవాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజాపాలన ప్రజావిజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 26న జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హల్‌లో పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలైన రైతు రుణమాఫీ, మహాలక్ష్మి, గృహ జ్యోతి, వంట గ్యాస్ రాయితీ, ఉద్యోగాల నియామకాలు, మహిళా శక్తి, ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి జిల్లా ప్రజలందరికీ తెలిసే విధంగా కళాకారులతో ఈ నెల 19 నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు కళాజాత నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 26న హైదరాబాద్ నాగరాజు బృందంచే కళా ప్రదర్శన ఉంటుందని, ఈ సాంస్కృతిక కళా బృందం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు వివిధ శాఖల అధికారులకు భాద్యతలు అప్పగించి, అందుకు తగ్గట్టుగా పకడ్బందీగా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

అనుమతులు లేని పాఠశాలలతో మోసం: ఎన్ఎస్‌యూఐ

ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు..



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అనుమతులు లేని పాఠశాలలతో కార్డ్స్ కొట్టించి సమాజంలో మోసాలకు పాల్పడుతున్న వైష్ణవీ హై స్కూల్‌ని మూసి వేసి మోసాలకు పాల్పడుతున్న పాఠశాల యాజమాన్యం, దానికి సహకరించిన వ్యక్తులని కఠినంగా శిక్షించాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా జనగామలోని ప్రజలు అనుమతులు లేని పాఠశాలలకు రూ.లక్షల్లో ఫీజులు కడుతూ మోసపోతున్నారన్నారు. జనగామలోని వైష్ణవి హై స్కూల్ ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఒక దగ్గర నుండి ఇంకొక దగ్గరకి మార్చడమే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా వైష్ణవి పాఠశాల పేరు మీద అనుమతి తీసుకొని శ్రీచైతన్య హైస్కూల్‌ని నడుపుతూ ప్రజలని మోసం చేస్తున్నారని, ఆ పాఠశాలకు బిల్డింగ్ షిఫ్టింగ్ పెర్మిషన్ లేదని, ఫైర్ సేఫ్టీ లేదని, ఇక రాదు ఇవ్వమని ఫైర్ డిపార్టుమెంట్ అధికారులు కూడా తెల్చి చెప్పారని వివరించారు. శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం దొంగతనంగా ఫైర్ సర్టిఫికెట్‌ని ఫోర్జరీ చేసి మళ్ళీ మోసం చేయడానికి ప్రయత్నించగా అది ఫోర్జరీ అని మేము నిరూపించగా వారిపై కేసు నమోదు చేశారన్నారు. ఇదంతా ప్రస్తుతం ఉన్న ఎంఈఓ, పాత ఎంఈఓలకు తెలిసే జరుగుతుందని కావున తక్షణమే స్పందించాలని కోరారు.

ఉత్కంఠ.. ఉద్రిక్తం.. ప్రశాంతం..
ముగిసిన గులాబీల మహా ధర్నా
కేటీఆర్‌కు ఘనస్వాగతం

నవతెలంగాణ-మహబూబాబాద్

ఏం జరుగుతుందో అని ఉత్కంఠ.. అవాంఛనీయ సంఘటనలు జరుగుతాయో అని ఉద్రిక్తం... ప్రశాంతంగా ముగిసిన ధర్నా.. ఊపిరి పీల్చుకున్న పోలీసులు... ఉట్టిగానే ముగిసిందా అంటూ నీరసపడిన జనాలు ... ఏం జరగలేదా ఎలా జరిగిందంటూ ఊహాగానాలు... ఆద్యంతం ఆసక్తిగా ఉత్కంఠగా కొనసాగిన మహాధర్నా. అన్ని రాజకీయాల పార్టీల చూపు ధర్నా వైపు.. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు ముందస్తుగా ఏర్పాటు చేసుకున్న పోలీస్ యంత్రాంగం. వేదికపై మొక్కుబడిగా ప్రసంగాలు ... ఆకట్టుకోలేకపోయిన కేటీఆర్ ప్రసంగం. మహబూబ్‌నగర్ జిల్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో సీఎం ఫార్మసిటీకి వ్యతిరేకంగా నినదించినా గిరిజనుల పై పెట్టిన కేసులు అక్రమం అంటూ టిఆర్ఎస్ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన మహా ధర్నా ప్రశాంతంగా ముగిసింది తోట ఈనెల 21న బిఆర్ఎస్ మహా ధర్నా నిర్వహించడానికి జిల్లా పార్టీ అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌లు సిద్ధమయ్యారు. వీరికి తోడుగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డిలు వచ్చారు. చివరి వరకు వేచి చూసినప్పటికీ పోలీసులు అనుమతి నిరాకరించడంతో ధర్నా విరమించుకున్న బిఆర్ఎస్ కోర్టు అనుమతితో సోమవారం మహబూబాబాద్ లో ధర్నాకు ఉపక్రమించారు ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా కొంత ఉద్రిక్తతకు దారి తీసింది టిఆర్ఎస్ కాంగ్రెస్ ఢీ అంటే ఢీ అంటూ పరస్పరం విలేకరుల సమావేశం పెట్టుకొని సవాల్ చేసుకున్నారు ధర్నా చేసి తీరుతామని టిఆర్ఎస్ అనగా గిరిజనుల అడ్డుకుంటారని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ఈ క్రమంలో మానుకోటలో ఏం జరగబోతుందో అని అందరూ ఆసక్తిగా ఎదురు చూశారు ఎట్టకేలకు సోమవారం నాడు మహాధర్నా ప్రశాంతంగా ముగిసింది.

ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి..!
తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన
ప్రజా సంఘాల డిమాండ్



నవతెలంగాణ-మరిపెడ

కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ప్రజాసంఘాలు సంయుక్తంగా డిమాండ్ చేశారు. సోమవారం మరిపెడ తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ హరిత కు వినతి పత్రాన్ని అందించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనూ నెరవేర్చాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుండగాని మధుసూదన్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కేంద్ర, ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారనీ పేర్కొన్నారు,మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక లేబర్ కోడ్ ల వల్ల ఉద్యోగ భద్రత,సామాజిక పద్ధతి, కార్మికులకు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దినదినం ట్రేడ్ యూనియన్ హక్కులను మోడీ ప్రభుత్వం కాల రాస్తుందని ఆరోపించారు, ప్రతి సంవత్సరం పంటల పెట్టుబడులు పెరుగుతున్న కూడా దానికి అనుకూలంగా ఎం ఎస్ పి పెంచాలేదన్నారు,దేశ కార్పొరేట్లకు లక్షల కోట్ల మాఫీ చేయడం దేశాన్ని ఆర్థిక సంక్షేమాల్లోకి నెత్తినట్లే అని తెలియజేశారు,,ప్రభుత్వ రంగ సంస్థలనూ ప్రైవేటీకరణ చేయకూడదని వారు డిమాండ్ చేశారు. భూసేక భూసేకరణ చట్టం 2013నూ పగడ్బందీగా అమలు చేయాలని కోరారు, ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్టపరచాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పని 200 రోజులకు పెంచాలి,రోజుకు 600 రూపాయలు వేతనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలను ప్రజలను మేధావులను కలుపుకొని ఒక పెద్ద ఉద్యమాలు నిర్మిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ (సిఐటియు) యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చన్న, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, కెవిపిఎస్ మండల నాయకులు బాణాల ఎల్లయ్య, సిఐటియు మండలసహాయ కార్యదర్శి నందిపాటి వెంకన్న, రైతు సంఘం నాయకులు అల్లి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మయ్య , ఐద్వా నాయకురాలు దొంతు మమత, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు జీవనభృతి ఇవ్వాలి

నవతెంగాణ-బయ్యారం:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవన భృతి కింద వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆర్ఐకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ ఎంఎల్- మాస్ లైన్ (ప్రజాపందా) మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మగాని సత్యంలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా వ్యవసాయ కూలీలకు జీవన మృతికి ఏడాదికి రూ.12వేలు ఇస్తానని హామీ ఇచ్చి 10 నెలలు గడుస్తున్నా నేటికీ అమలు చేయడం లేదన్నారు. దేశంలో 60 శాతం మంది వ్యవసాయ కార్మికులు వ్యవసాయం పై ఆధారపడి బతుకుతున్నారని ఇందులో 85 శాతం మంది చిన్న సన్నకారు రైతులు ఉన్నారని, మొత్తం రైతులలో 50 శాతం పైగా వ్యవసాయ కూలీలే ఉన్నారన్నారు. తెలంగాణలో 60 లక్షల మంది వ్యవసాయ కూలీలు బతకడానికి నెలకు రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఆదాయం సమకూర్చే శక్తి మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఉందన్నారు. కాని ఈ ప్రభుత్వాలు వేల, లక్షల కోట్ల ఆస్తులు కలిగిన సంపన్నులకు రుణాలు మాఫీ చేసి ఇతర రాయితీలు ఇస్తున్నారు కాని కష్టించి పనిచేసే కూలీలకు మాత్రం ఇవ్వడానికి వీరికి చేతులు రావడంలేదన్నారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టంకై వ్యవసాయ కార్మికులు ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు పూజల లచ్చయ్య, వ్యవసాయ కార్మికులు జల్లి వెంకన్న, కృష్ణ, వెంకటరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

నవతెలంగాణ-కురవి

రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా బయలుదేరి తహసీల్దార్ కార్యా లయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, నాయకులు నల్లపు సుధాకర్, పోతిగంటి మల్లయ్య, పాపయ్య, కడియం సత్యం, నాయకులు మాట్లాడుతూ అన్ని పంటల ఉత్పత్తి ఖర్చులకు 50 శాతం కలిపి మద్దతు ధరను ప్రకటించాలని, చట్టబద్ధ కొనుగోలు హామీ ఇవ్వాలని, లేబర్ నాలుగు కోడ్‌లను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ విధానాన్ని నిషేధించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు వరకు అమలు చేయాలి, కౌలు రైతులను గుర్తించే అన్ని పథకాలు వర్తించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మల్లెడి కోటయ్య, గంధసిరి శ్రీనివాస్, కట్ల కృష్ణయ్య, మాలోత్ కిషన్, గంధసిరి జ్యోతి బస్, కొండ బత్తుల వెంకన్న, గండి వెంకన్న, చల్లగొల్ల మల్లయ్య, బాలోత్ వీరన్న, కొమ్ము మల్లయ్య, గుండోజు ఉపేంద్ర చారి, రుద్రారపు వెంకన్న అఖిల, నాగ మల్లయ్య, భాస్కర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



నేడు ఎమ్మెల్యే కనకయ్య చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన
కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు

నవతెలంగాణ-గార్ల:



నేడు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు బీఆర్ఎస్ తండా గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన, 12 గంటలకు గార్ల పట్టణంలో అంగన్ వాడీ కేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజ,12:30 గంటలకు సీతంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజలు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

శంకర్‌నాయక్ దౌర్జన్యాలు చేసినప్పుడు ఎక్కడున్నావు..?

రవి నాయక్ హత్యకు కారకులెవరు..
గిరిజన భూములను మీరెందుకు లాక్కున్నారు
డ్రగ్స్ తీసుకొని నిద్రపోయావా
ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ నియోజకవర్గంలో మెడికల్ కళాశాల కోసం గిరిజన భూములను టిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు లాక్కున్నారని, మీ పార్టీ నాయకుల భూములలో ప్రభుత్వ భవనాలు ఎందుకు కట్టలేదని వార్డు కౌన్సిలర్ రవి నాయక్ హత్య జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ విలేకరుల సమావేశంలో కేటీఆర్‌ను ప్రశ్నించారు. సోమవారం మానుకోట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ మాట్లాడారు. మానుకోటలో కేటీఆర్ గిరిజన ధర్నా చేయడంపై మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్ కౌంటర్ లగచర్ల పేరుతో మహబూబాబాద్‌లో ధర్నా ఎందుకు.. అని మహబూబాబాద్‌లో శంకర్‌నాయక్ దౌర్జన్యాలు చేసినప్పుడు ఎక్కడున్నావని, అభివృద్ధి పేరుతో 30 మంది గిరిజనుల భూములను ప్రభుత్వం లాక్కోలేదా అని అప్పుడు గిరిజనుల గోడు నీకు వినిపించలేదా అని, ఆ భూముల పక్కనే మీ పార్టీ నేతల భూములను మాత్రం ఎందుకు ముట్టుకోలేదని, వాళ్లకు లబ్ది చేయడం కోసమేఎస్టీల భూముల్లో సర్కార్ భవనాలు కట్టారా.. దానికి ముందు సమాధానం చెప్పాలని కేటీఆర్‌ను ప్రశ్నించారు. మెడికల్ కాలేజీ కోసం గిరిజనుల భూములు లాక్కున్నప్పుడు గిరిజనులు గుర్తు లేదా..? రవినాయక్‌ను హత్య చేసినప్పుడు మానుకోటకు ఎందుకు రాలేదు..? అను ప్రశ్నించారు. ఇసుక మాఫియాను అడ్డుకున్నందుకు థర్డ్ డిగ్రీతో వేధించిన దళితుల కాళ్లు కడిగి క్షమాపణ చెప్పు దళితురాలు మరియమ్మను లాకప్‌డెత్ చేసినప్పుడు నీవెక్కడికి పోయావు.. ఆ రోజు కళ్ల కనిపించలేదా.. చెవులు వినిపించలేదా.. మల్లన్నసాగర్‌లో రెండు తండాల భూములు ముంచినప్పుడు గిరిజనులు గుర్తు రాలేదా..? భూములు ఇవ్వమంటే లాఠీచార్జీ చేసినప్పుడు డ్రగ్స్ తీసుకుని సోయి లేకుండా పడుకున్నావా అని ఎద్దేవా చేశారు. ఆత్మ బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణను 10 ఏళ్ళు దోచుకున్నది మీరు కాదా....ఇంటికో ఉద్యోగమని చెప్పి ఇంట్లో అందరూ పదవులు తీసుకున్నది మీరు కాదా అని విమర్శించారు. ఈసమావేశంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్, కౌన్సిలర్లు రాజు, హరిసింగ్, శ్రీను, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు ఎడ్ల రమేష్, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్..
ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో అన్నదాతల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు, మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులను రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బండారి వేంకన్న , కాంగ్రెస్ సీనియర్ నాయకులు దస్రు నాయక్ , మండల పార్టీ నాయకులు, డైరెక్టర్లు, జిల్లా నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యల పరిష్కారమే యూటీఎఫ్ లక్ష్యం..

టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్

నవతెలంగాణ-కురవి



ప్రభుత్వ విద్యారంగ బలోపేతం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. సోమవారం సీరోల్ మండల మహాసభలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రభుత్వంతో పోరాడి కొన్ని సమస్యలు సాధించామన్నారు. ఉద్యోగులకు సకాలంలో చెల్లించాల్సిన ఐదు డీఏలలో ఒకటి ప్రకటించి నిరాశకు గురి చేశారని మిగతా డీఏలను, పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. జీవో 317తో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని, ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, గురుకుల పాఠశాలలో వార్డెన్ లను నియమించి, 010 ద్వారా వేతనాలు చెల్లించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 1న కురవి మండల కేంద్రంలో జరిగే జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.మంజుల, సీరోల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.భాస్కర్ రావు, జె. కృష్ణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు సత్తార్, శాంతాకుమారి, శ్రీనివాస్, నూర్జ హాన్, కళ్యాణ్, విక్టోరియా, శకుంతల, భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రాత పరీక్ష లేకుండా ఎఎన్‌ఎంలను రెగ్యులరైజేషన్ చేయాలి



జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్

వైద్య, ఆరోగ్య శాఖలో 2000 సంవత్సరం నుండి పని చేస్తున్నటువంటి కాంట్రాక్ట్ ఎఎన్ఎంలను ఎలాంటి రాత పరీక్షలు లేకుండా రెగ్యులరైజేషన్ చేయాలని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి కె.ప్రసాద్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, మెడికల్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు కావేటి మంగమ్మ, ఎఎన్ఎం జిల్లా అధ్యక్షురాలు డి.జ్యోతిలు డిమాండ్ చేశారు. సోమవారం వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని ఎఎన్ఎంలు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎఎన్ఎంల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం దశలవారీగా అనేక పోరాటాలు నిర్వహించిన క్రమంలో అధికారులు హామీలు ఇస్తూ తప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె సందర్భంగా గత సంవత్సరం సెప్టెంబర్ 2న ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో కమిటీ వేసి, నివేదిక అందజేయాలని మెమో జారీ చేసిందని తెలిపారు. సంవత్సరం గడుస్తున్నా కమిటీ ఇప్పటి వరకు ఎఎన్ఎం సంఘాలతో సమావేశం జరుపలేదని, ఎలాంటి నివేదిక ప్రభుత్వానికి ఇవ్వకపోయినా ప్రభుత్వం ఏకపక్షంగా డిసెంబర్ 29న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించిందని విమర్శించారు. ఇది సరైన పద్ధతి కాదని వెంటనే రాత పరీక్షలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎఎన్ఎంలను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వయోపరిమితి ఎత్తివేయాలని, సర్వీస్ వేయిటేజ్ మార్కులు 50 కలపాలని, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, జనాభా ప్రాతిపదికన సబ్ సెంటర్లు, పోస్టులు పెంచాలని, ప్రతినెల సబ్ సెంటర్ల కిరాయిలు, వ్యాక్సిన్ క్యారియర్ డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, డీఎంహెచ్‌వోలకు వినతి పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు ఓ.రామకృష్ణ, పురుషోత్తం, కేవీ రాజు, ఎఎన్ఎంలు నసీమా బేగం, సువర్ణ, పార్వతి, వనిత, సుమలత, సరిత, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

నేడు జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

కుమ్మరి కుంట్ల నాగన్న
సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు

నవతెలంగాణ-మహబూబాబాద్



కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26న మంగళవారం(నేడు) జరగబోయే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న పిలుపునిచ్చారు. సోమవారం వ్యవసాయ మార్కెట్‌లో అల్ హమాలి కూలీల సమావేశం బత్తుల వెంకన్న, కాంతమ్మల అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశాన్ని ఉద్దేశించి కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గతంలో రైతు వ్యతిరేక చట్టాలను, కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా విభజించడం జరిగిందని, వాటిని రద్దు చేయాలన్నారు. సుమారు సంవత్సరం కాలం పాటు రైతులు, కార్మికులు బిజెపి ప్రభుత్వంపై ఆందోళన పోరాటలు చేశారు. అయినా అప్పుడు తగ్గినట్లు తగ్గి మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని తిరిగి అమలు చేయడం కోసం తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారన్నారు. రైతులందరికీ పంట రుణాలు పూర్తిగా మాఫీ చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని. పెన్షన్ రూ.పదివేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు అమలు చేయాలని వారికి రోజుకు రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేడు జరుగబోయే నిరసన కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, కష్టజీవులు, మేధావులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో రవి, హేమ, శ్రీను, బాలు పన్ని లచ్చు, హరి వెంకన్న, శిరీష, పద్మ, మంగి కవిత విజయ్, రాజు ప్రసాద్, చారి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారంలో సీఐటీయూ కృషి

నవతెలంగాణ-గార్ల/డోర్నకల్:

రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారంలో సీఐటీయూ ఎల్లప్పుడూ ముందుంటుందని సీఐటీయూ డోర్నకల్ మండల కార్యదర్శి దాసరి మల్లేశం అన్నారు. సోమవారం డోర్నకల్ సి అండ్ డబ్లి సిక్ లైన్ వర్కర్స్ కాంట్రాక్ట్ రైల్వే కార్మికుల సమావేశంలో మల్లేశం మాట్లాడారు. రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు సీఐటీయూ తీవ్రంగా కృషి చేస్తుందని, కాంట్రాక్ట్ కార్మికులు వారి సమస్యలపై చర్చించుకోవడానికి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్కిల్డ్ వర్కర్లు అండ్ స్కిల్డ్ వర్కర్ల వేతనాలు పెంచాలని, పని గంటలు తగ్గించాలని తదితర డిమాండ్ల సాధనకు నడుం బిగించాలని అందుకు వారికి అండగా సీఐటీయూ ఉంటుందని చెప్పారు. ఈసమావేశంలో రైల్వే కార్మికులు ఉన్నారు.



ఉద్యోగం వచ్చిన నెల రోజులకే మత్యువు ఒడిలోకి..!
రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఉపాధ్యాయుడు ఉపేందర్

నవతెలంగాణ-బయ్యారం:



మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన సంద్ర ఉపేందర్(45) ఎస్‌జీటీ ప్రభుత్వ ఉపాధ్యాయుడు జిల్లాలోని గంగారం మండలం బావురుగొండ గ్రామ సమీపంలో రహదారిపై లారీ ఢీ కొట్టడంతో సోమవారం అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతను గంగారం మండలం మర్రిగూడెం ఫుల్సం వారి గుంపు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. విధుల్లో భాగంగా ఉదయాన్నే వెళుతుండగా అటుగా వస్తున్న లారీ డ్రైవర్ కానసాని మణికంఠ ఢీ కొట్టడంతో మృతి చెందాడు.

ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన నెల రోజులకే మృతి..

ఎంతో కష్టపడి ఉద్యోగం సాధించిన నెల రోజులకే మృత్యు ఒడిలోకి వెళ్లిపోయాడు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన ఉపేందర్ అనే ఉపాధ్యాయుడు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న లక్ష్యంతో ఏళ్లుగా శ్రమించాడు. పట్టుదలతో విక్రమార్కుడిలా ఉద్యోగం కోసం పోరాడాడు. ఎట్టకేలకు ఇటీవల విడుదలైన 2024 డీఎస్సీలో ఎస్జీటీ ఉద్యోగం సాధించాడు. అప్పటికే సూటిపోటి మాటలతో వేధిస్తున్న సమాజం నుండి ఇక సమస్య తొలగింది అనుకున్నాడు. జీవితంలో ఇక తనకు రాదనుకున్న ఉద్యోగాన్ని సాధించినందుకు తనతో పాటుగా భార్య పిల్లలు కూడా సంబరాలలో మునిగిపోయారు. కానీ విధి వక్రీకరించింది. తాను ఒకటి తలిస్తే దైవం మరొకటి తలిచిందన్నట్లు ఉద్యోగం సాధించి కనీసం నెల జీతం సైతం అందుకోలేని పరిస్థితి దాపురించింది. లారీ రూపంలో మత్యువు వెంటాడింది.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
సీఐటీయూ మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు డిమాండ్



నవతెలంగాణ తొర్రూర్ రూరల్/నెల్లికుదురు:

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నీలికూరు మండలంలోని భవన నిర్మాణ కార్మికుల కరపత్రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు పాల్గొన్ని మాట్లాడుతూ భవనిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని, ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు నేరుగా అందించాలన్నారు. గత ప్రభుత్వం ప్రకటించిన లక్ష మోటార్ సైకిల్స్ ను కార్మికులకు అందించుటకు నిబంధనలు రూపొందించాలని, ప్రమాద మరణానికి రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.ఐదు లక్షలు, దహన సంస్కారాలకు ఖర్చు, ప్రసూతి వివాహ కానుకలను రూ.లక్షకు పెంచాలన్నారు. కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్, పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, గృహ వసతి అడ్డాలో మౌళిక సౌకర్యాలు, కార్డులు యుద్ధ ప్రాతిపకన రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈశ్రాం గుర్తింపు కార్డులను భవననిర్మాణ కార్మికులందరికీ అందజేసి. ప్రమాదాలకు గురైన కార్మికులకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. 60 సంవత్సరాల నిండిన కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా రూ.పదివేలు పెన్షన్ ఇవ్వాలి అని కోరారు. అలాగే ప్రతి గ్రామంలో మండల కేంద్రంలో భవనిర్మాణ కార్మికులకు ఇండ్ల ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూనాయకులు పెరుమాండ్ల బాబు గౌడ్, తోట యాకయ్య, ఇసంపెల్లి ఐలేష్, కనకం వెంకన్న, కారం రవి, ఐలయ్య శ్రీను, సురేషు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మితేనే బోనస్
మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్ :

రైతులు తమ సన్నధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మితేనే ప్రభుత్వం ఇచ్చే రూ.500 బోనస్ రైతుల ఖాతాల్లో జమ అవుతుందని తొర్రూర్ మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి అన్నారు సోమవారం మండలంలోని ఫతేపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభించి మాట్లాడారు, రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని లబ్ధి పొందాలని సూచించారు. అలాగే నిర్వాహకులకు త్వరగా కంటాలు నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో పీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, హనుమాన్ల నరేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, తూణం శ్రావణ్, ప్రభాకర్‌రెడ్డి, పెద్ది ప్రవీణ్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శుచికరమైన భోజనం అందించాలి
కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు



నవతెలంగాణ-పెద్దవంగర:

విద్యార్థులకు మంచి శుచికరమైన భోజనం అందించాలని జిల్లా సహకార అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం చిన్నవంగర కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్‌తో కలిసి సందర్శించారు. స్టోర్ రూమ్, కిచెన్, ప్లే గ్రౌండ్, స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్న బియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని వారు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఆహార పదార్థాలు, భోజనం వండేందుకు వినియోగించే పదార్థాలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలన్నారు. విద్యార్థినులతో మాట్లాడి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య గురించి ఆరా తీశారు. చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించారు. ఈసందర్భంగా ఆయన పాఠశాల రికార్డులను తనిఖీ చేసి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి-ములుగు
మంగళవారం నవంబర్ 26, 2024

ఘనంగా శివపార్వతుల కళ్యాణం



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రం లోని శ్రీ నాగ లింగేశ్వరస్వామి రెడ్డిగుడి దేవాలయంలో సోమవారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా శివ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో వెలిగించి ముస్తాబు చేశారు. మోటపోతుల రవీందర్ సరిత దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కళ్యాణం చేశారు. ఈ కళ్యాణానికి ప్రజలు భారీ సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణం మహోత్సవం సందర్భంగా మహా అన్నదానం నిర్వహించారు.

కాళేశ్వరంలో గోదావరి నది హారతి కార్యక్రమం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో కార్తీక మాసం ప్రతి సోమవారం గోదావరి హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా దేవస్థానం ప్రధాన రాజ గోపురం నుండి గోదావరి నది వద్దకు బయలుదేరి ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వర్యం లో వేద పండితులు, అర్చకులు గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం గ్రామస్తులు సేవా సమితి సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆకాశదీపం వెలగించడం దేవస్థానం అభిషేక మండపం వద్ద సామూహిక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు వివిధ రకాల టికెట్లపై, ప్రసాదాల అమ్మకంపై రూ.6,05,000 ఆదాయం సమకూరిందని దేవస్థానం అధికారులు తెలిపారు.

పింఛన్లు పెంచేది ఎన్నడో ?

ఆశగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధికారంలోకి వచ్చిన వెంటనే వివిధ వర్గాలకు ఇస్తున్న పింఛన్లను పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి11 నెలలు గడిచిపోయాయి. ప్రభుత్వం ఇప్పటివరకు పింఛన్ల పెంపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్, బోధకాల బాధితులు, డయాలసిస్ పేషంట్లకు నెలకు రూ. 2016ల పింఛన్లు ప్రతి నెలా అందించింది. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే



పింఛన్లను రూ.5వేలకు పెంచుతామని హామీ ఇచ్చింది. దివ్యాంగుల పింఛన్‌ను రూ.6వేలకు చేస్తామని ప్రకటించింది. కానీ, అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా ఫించన్ల గురించి ప్రభుత్వంలో ఎలాంటి చర్చ జరగలేదు. వరుస ఎన్నికలు రావడంతోనే కొంత ఆలస్యం జరిగిందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

మల్హర్‌రావు మండలంలో మొత్తం 3,349మంది పింఛన్‌ను పొందుతున్నారు. వీరిలో 1,194మంది వృద్ధాప్య, 1,525మంది వితంతువులు, 530మంది దివ్యాంగులు, 26మంది ఒంటరి మహిళలు,66 గీతకార్మికులు, 8 చేనేత కార్మికులు ఉన్నారు. వీరంతా పింఛన్లు ఎప్పుడు పెంచుతారో అని ఎదురు చూస్తున్నారు. కాగా, పింఛన్ల పెంపుపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. గత ఫిబ్రవరిలో జరిగిన శాసనసభ సమావేశాలలో కూడా పింఛన్ల పెంపుపై బడ్జెట్‌లో ఎటువంటి కేటాయింపులు, ప్రతిపాదనలు చేయలేదు. పింఛన్ల పెంపుపై మార్గదర్శకాలు సైతం విడుదల కాకపోవడంతో పెంపు ఇప్పట్లో ఉంటుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లను పెంచాలని ప్రతిపక్షాలు, లబ్దిదారులు డిమాండ్ చేస్తున్నారు.

హామీలు అమలు చేయాలి..

కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావాస్తోంది. ఇంకా పింఛన్ల పెంపుపై నిర్ణయం తీసుకోవడం దారుణం. ఇప్పటికైనా పింఛన్లు పెంచాలి.

– అక్కల బాపు యాదవ్,
యువైఏఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు

పింఛన్లు పెంచాలి

ప్రభుత్వం పింఛన్లు ఎప్పుడు పెంచుతుందో అని ఆశగా ఎదురు చూస్తున్నాం.పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా పింఛన్లు పెంచితే కొలత ఆసరాగా ఉంటుంది.

-సమ్మక్క, వితంతు మహిళ

విద్యకు 25శాతం బడ్జెట్ కేటాయించాలి

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాబోయే అసెంబ్లీ సమావేశాలలో బడ్జెట్‌లో విద్యకు 25% నిధులు కేటాయించి నాణ్యమైన విద్యనందించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు డిమాండ్‌లు విద్యా, వైద్యం, ఉపాధి, ఇల్లు, వ్యవసాయ సాగు భూమి సాధనకై ఒక్కరోజు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఆరు హామీలను కాకుండా తాము విన్నవించిన ఐదు అంశాలను అమలు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఈబీసీ బహుజన సామాజిక వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తక్షణమే పెండింగు స్కాలర్షిప్, రీయింబర్స్‌మెంట్ చెల్లించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తక్షణమే అర్హత కలిగిన నిరుపేదలకు అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు, ఆమరణ నిరాహార దీక్షలకు పూనుకుంటామని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బీమానతుని సత్యనారాయణ, సేవాలాల్ సేన రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షులు గుగులోతు సంతోష్ నాయక్, జిల్లా అధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, మాజీ జెడ్పీటీసీ జోగుల సమ్మయ్య, మాజీ జెడ్పీటీసీ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు కండె రవి, తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మహేందర్ జి



నవతెలంగాణ -ములుగు

ధాన్యం తూకంలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మహేందర్ జి హెచ్చరించారు. సోమవారం ఖరీఫ్ 2024–25 సీజన్‌లో ధాన్యం కొనుగోలుపై కలెక్టరేట్ సమావేశం మందిరంలో ములుగు జిల్లాలో ఉన్న ధాన్యం కొనుగోలు, దిగుమతులలో ఉన్న సమస్యలపై సంయుక్త కమిషనర్, పౌరసరఫరాలు సహాయ కమిషనర్ సమక్షంలో మిలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వచ్చిన ధాన్యం ఎఫ్ఏ క్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నదో లేదో పరిశీలించిన తర్వాత కోత విధించకుండా దిగుమతి చేసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే మిలర్లపై చర్యలతోపాటు భవిష్యత్తులో మిల్లర్లను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంయుక్త కమిషనర్ మోహన్‌కుమార్ రాథోడ్, సహాయ కమిషనర్ వెంకటేశ్వర్‌రావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాంపతి, పౌరసరఫరాల అధికారి ఫైజల్ హుస్సేన్, డిసిఓ సర్దార్సింగ్, మిలర్ల అధ్యక్షులు బాధం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపాధి హామీ గ్రామ సభలు



నవతెలంగాణ-మహదేవపూర్

నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామపంచా యతీలలో మాహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను చేప ట్టేందుకు నేటి నుంచి ప్రత్యేక గ్రామ సభలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్స్ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు నిర్వహించాలని, ఉపాధి హామీ చట్టం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో పని చేసిన కూలీలలో వంద రోజులు పూర్తికాకుండా వంద రోజులకు దగ్గరలో ఉన్న కూలీలను గుర్తించి పని కల్పించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులలో అత్యధిక పని దినాలు పూర్తిచేసిన వారిని, పరిశుభ్రత, పారిశుద్ధ్యం ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించిన కార్మికుల్ని, గ్రామపంచాయతీలో తోటలు, పచ్చదనం కార్యకళాపాలలో ఉత్సాహంగా పాల్గొన్న వారిని గుర్తించి సన్మానిస్తామన్నారు. మండలంలో ఉన్న అమృత సరోవర్ పని ప్రదేశాల్లో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు, ఎంపీవో ప్రసాద్, ఉపాధి హామీ ఏపీఓ రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధిని ఓర్వలేకే అసత్య ప్రచారాలు

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గయ్య



నవతెలంగాణ-మహదేవపూర్

కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే అసత్య ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, అన్నారం మాజీ ఎంపీటీసీ దుర్గయ్య ఆరోపించారు. సోమవారం మహదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తి అయినా సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమ లు చేస్తుంటే ఓర్వలేక అధికారం కోల్పోయి బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పట్టించుకోలేదన్నారు. నేడు చిన్న కాళేశ్వరం పనులు ప్రారంభమయ్యాయని, నిధులు మంజూరు చేయిం చిన శ్రీధర్ బాబుకు రుణ పడి ఉంటామన్నారు. బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు పర్సవేనా నగేష్‌యాదవ్, మండలం నాయకులు ఆకుదారి మల్లేష్ నేత, మాదరి రమేష్, కాంగ్రెస్ సీనియర్‌నాయకులు నాగునూరి మొండయ్యగౌడ్, వెన్నపురెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



దళారులను నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండంల బెగులూరు, సూరారం, ఎనకపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార బ్యాంకు చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ సంవత్సరం ఈ పంట నుండి సన్నవడ్లకు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు మాజీ చైర్మన్ వామన్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోట రాజాబాబు, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్ నాయకులు తిరుపతిరెడ్డి, రవి చందర్, అనకాపల్లి మాజీ సర్పంచ్ లచ్చయ్యయాదవ్, సీఈఓ రాజబాపు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, హమాలీ సంఘం అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో 'స్కాంపర్' జాగిలం మృతి

జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ నివాళి

నవతెలంగాణ - ములుగు

ఐబీటీఏ మోయినాబాద్‌లో శిక్షణ అనంతరం 2018లో ములుగు జిల్లాలో డాగ్ స్క్వాడ్ బృందంలో చేరి ఆరేండ్లుగా మందు పాతరలు కనిపెట్టడంలో కీలక సేవలు అందించిన స్కాంపర్ అను జాగిలం కిడ్నీల సమస్యతో చికిత్స పొందుతూ ఆదివారం మృత్యువాతపడింది. జాగిలానికి జిల్లా ఎస్పి శబరిష్ ఇతర పోలిసు అధికారులతో కలిసి జాకారం పోలీస్ శిక్షణ కేంద్రంలో పూలమాలవేసి నివాళులర్పించారు. గౌరవ లాంచనాలతో అంత్యక్రియలు జరిపించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, ఆర్ఐ సంతోష్, ఆర్ఐ వెంకటనారాయణ, ఆర్ఐ తిరుపతిరెడ్డి, ఇతర ఆర్ఎస్ఐలు, డాగ్‌స్క్వాడ్ బృందం పాల్గొంది.



జిల్లా సదస్సుకు గీత కార్మికులు తరలి రావాలి

కేజీకేఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్

నవతెలంగాణ -తాడ్వాయి

కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 3వ తేదీలో జిల్లా కేంద్రంలో జరిగే కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయాలని, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు నరసయ్య గౌడ్ అన్నారు. సోమవారం కాటాపూర్‌లో కంఠమహేశ్వరుని ఆలయం వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పులి నరసయ్యగౌడ్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో 9 మండలాల్లో కల్లుగీత కార్మికులు గీత వృత్తి చేసుకొని జీవిస్తున్నారని అన్నారు. మొత్తం 60 సొసైటీలు ఉండగా, అందులో 23 సొసైటీలు ప్రభుత్వ లైసెన్సులు కలిగి ఉన్నాయని చెప్పారు. మిగతా 37 సొసైటీలు ప్రభుత్వ లైసెన్సులు లేకుండా తాడి చెట్లే జీవనాధారంగా గడుపుతున్నారని ఆవేదన చెందారు. ప్రభుత్వ సొసైటీ లేని గీతా కార్మికులు చెట్లపై నుండి పడి ప్రమాదాల బారిన పడ్డ గీత కార్మికుల బాధలు వర్ణణాతీతం అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరచాలన్నారు. ఏజెన్సీలో రద్దయిన గీతా కార్మిక సొసైటీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో గీతా కార్మికులకు ప్రత్యేక సదుపాయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాటాపూర్ సొసైటీ అధ్యక్షులు గడ్డం శ్రీధర్, గీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు బెల్లంకొండ రోశయ్య గౌడ్, గడ్డం రాములు గౌడ్, పాలకుర్తి జగన్నాథం గౌడ్, సత్యం, పాలకుర్తి మధు, పులి రవి గౌడ్, బెల్లంకొండ రాజు, వడ్లకొండ రాజు, తడక నరహరి, తడక హరీష్, రంగు లాలయ, సదానందం గౌడ్, రంగు రాజు, గండు బిక్షపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి



నవతెలంగాణ- తాడ్వాయి

డిసెంబర్ 6,7, తేదీల్లో ఏటూర్‌నాగారంలో సీపీఐ(ఎం) ములుగు జిల్లా ద్వితీయ మహా సభలను నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని సీపీఐ(ఎం)క్మి మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి పిలుపునిచ్చారు. సోమవారం మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రైతుల పెట్టుబడి సహాయంగా అందించే రైతు భరోసా మూడు దపాలుగా అందించకుండా కాలయాపన చేస్తుందన్నారు. దీంతో రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద తెచ్చి అప్పుల పాలై అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేయడం దారుణమని అన్నారు. రుణం కోసం ఎదురుచూస్తున్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే రైతు ఖాతాలో రుణమాఫీ డబ్బులను జమ చేయాలని కోరారు. పంట అమ్ముకునేందుకు వచ్చిన రైతులను తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టడం ఏమిటని ప్రశ్నించారు.. వరి , పత్తి పంటను ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంటను కొనుగోలు చేసిన వెంటనే రైతు ఖాతాలో డబ్బులను జమ చేయాలని సూచించారు. ప్రత్యేక అధికారుల పాలనలో కనీస సౌకర్యాలకు అందక ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించేందుకు ఈ మహాసభలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.జిల్లాలోని ప్రజలు రైతులు కార్మికులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

తహసిల్దార్ అంబటి రజిత, ఎస్ఐ సాంబమూర్తి దంపతుల పూజలు

నవతెలంగాణ-గణపురం

కార్తీకమాసం చివరి సోమవారం కోట గుళ్లకు భక్తులు పోటెత్తారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు కార్యక్రమాలు ప్రారంభించగా తాసిల్దార్ అంబటి రజిత, సిసిఎస్ ఎస్ఐ మచ్చ సుచరిత సాంబమూర్తి దంపతులు రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందరేగా మహిళలు నందీశ్వరుడు తులసి కోట, నాగదేవుని వద్ద దీపాలను వెలిగించి దీపదానాలు చేశారు. రుద్రాభిషేకం అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం తాసిల్దార్ అంబటి రజిత, ఎస్ఐ సాంబమూర్తి సుచరిత దంపతులకు అర్చకులు నాగరాజు శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

'ఉద్యోగుల ఇంటింటి కౌన్సెలింగ్'

నవతెలంగాణ-గణపురం

మండలంలోని సింగరేణి కేటీకే-8 ఇంక్లైన్ గనిలో పనిచేస్తూ విధులకు హాజరుకాని ఉద్యోగులకు సోమవారం ఇంటింటికి వెళ్లి కౌన్సిలింగ్ చేశారు. సింగరేణి జనరల్ మేనేజర్ సూచనల మేరకు, విధులకు హాజరు కాకుండా మానిన ఉద్యోగుల కుటుంబాల వద్దకు వెళ్లి ఇంటింటి కౌన్సిలింగ్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్ సాయిక ష?, వెల్ఫేర్ క్లర్క్ లావణ్ కుమార్ యూనియన్ నాయకులు శంకర్ మరియు రాజేష్ పాల్గొన్నారు. గనిలో నిర్లక్ష్యం వహించిన ఉద్యోగుల కుటుంబాలతో మమేకమై, వారి కుటుంబాలకు హాజరు తప్పించడం వల్ల సంభవించే ప్రతికూల ఫలితాలను మరియు కుటుంబ ఆర్థిక స్థితిపై దాని ప్రభావాన్ని వివరించారు. ఉద్యోగులు విధుల్లో కొనసాగకపోవడం వల్ల సంస్థపై మరియు ఇతర ఉద్యోగుల పనిపై కలిగే ప్రభావాన్ని గుర్తించి, వీలైనంత త్వరగా విధుల్లో చేరాలని కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమం ఉద్యోగుల సంక్షేమానికి ప్రోత్సాహం కల్పించడంతో పాటు, సంస్థ అభివ ద్ధి కోసం ఈ కౌన్సిలింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమానికి కుటుంబ సభ్యుల నుండి సహకారం లభించిందని, వారు ఉద్యోగులను తిరిగి విధుల్లోకి పంపేందుకు సహాయపడతారని తెలిపారు.

ఈనెల 28న ములుగులో జాబ్ మేళా...

జిల్లా ఇన్‌చార్జి ఎంప్లాయ్‌మెంట్ అధికారి తుల రవి



నవతెలంగాణ- ములుగు

నిరుద్యోగ యువతకు ప్రైవేటు సంస్థలలో ఉద్యోగం కోసం ఈనెల 28 న జాబ్ మేళా నిర్వహణ, ఇంటర్వ్యూలు నిర్వహింస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి ఎంప్లాయిమెంట్ అధికారి తుల రవి సోమవారం తెలిపారు. ములుగు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 28న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. 'అపోలో ఫార్మసీ హైదరాబాద్" కంపెనీలలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్, అప్రెంటిషిప్, అ పోలో ఫార్మసీ హైదరాబాద్‌లో మొత్తం ఖాళీలు 50 ఉన్నాయన్నారు. ఫార్మసీ, టెన్త్, ఇంటర్, డిగ్రీ అర్హత కలిగి ఉండి 18–35ఏండ్ల లోపు ఉన్న వారు అ ర్హులు అన్నారు. బయోడాటా లేదా రెస్యూములతో పాటు, విద్యార్హత సర్టిఫి కెట్స్ జిరాక్స్ కాపీలతో ఈనెల 28న ఉదయం 10.30గం టలకు సంక్షేమ భవన్ ఫారెస్ట్ కార్యాలయం ఎదురుగా జరిగే జాబ్ మేళాకు హాజరుకావా లని కోరారు. వివరాలకు 8247656356లో సంప్రదించాలని ఆయన సూచించారు.

ధర్మసమాజ్ పార్టీ డిమాండ్‌లకు పూర్తి మద్దతు

ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌మాదిగ



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ధర్మసమాజ్ పార్టీ చేస్తున్న న్యాయపరమైన ధర్నాకు పూర్తి మద్దతు తెలుపు తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల మహేష్ తెలిపారు. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ మహారాజ్ నేత్రుత్వంలో జరిగిన ధర్నా కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. డా. విశారాధన్ మహారాజ్ ఇచ్చిన పిలుపును తెలంగాణ దళిత బహుజన సమాజం తరుపున పూర్తిగా ఆహ్వానిస్తున్నామని తెలియజేసారు. సామాన్యులకు కనీస వసతులు అందించకుండ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ప్రతి రంగంలో కార్పొరేటర్ శక్తులను దించి సామాన్యుని నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్పీ ధర్నాకు తెలంగాణ సమాజం భాగస్వాములు కావాలని, ఎమ్మార్పీఎస్ తరుపున జిల్లాలో తమ మద్దతు ఎల్లవేళల ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పొట్ల పోచన్న మాదిగ, రమేష్, మాదిగ శ్రీకాంత్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం



నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి పంట సాగు చేస్తున్న రెవెన్యూ అధి కారులకు తెలిపినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటి అని సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ఆరోపిం చారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలం లోని రామచంద్రపురం శివారు 206 సర్వే నంబర్ లో ఉన్న ప్రభుత్వ భూ మిని కొంతమంది ఆక్రమించుకొని పంట సాగు చేస్తున్నారని ఆరోపించారు. రైతులు రెవిన్యూ అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోవట్లేదని అన్నారు. అందులో పామ్ ఆయిల్ జామాయిల్ చెట్లు నాటి దర్జాగా సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలి పారు. ప్రభుత్వ భూమిని తిరిగి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని భూమిలేని నిరుపేద రైతులకు పంచాలని కోరారు. లేదంటే దశలవారి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుక్కులు శంకర్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ ములుగు మండలశాఖ కమిటీ ఎన్నిక

మండలశాఖ అధ్యక్షుడిగా హమీద్, ప్రధాన కార్యదర్శిగా రమేష్





నవతెలంగాణ -ములుగు

ములుగు ఎస్టీయూ భవన్‌లో సోమవారం నిర్వహించిన కౌన్సిల్ సమా వేశంలో ములుగు మండల కమిటీని ఎన్నుకున్నారు. ములుగు మండల శాఖ అధ్యక్షులుగా ఎండి హమీద్, ప్రధాన కార్యదర్శిగా దేగల రమేష్, అసోసియేట్ అధ్యక్షులుగా ఇజ్జగిరి ఆగయ్య, ఉపాధ్యక్షులుగా పాడియ రవి, మహిళా ఉపా ధ్యక్షులుగా కల్యాణపు రాణి, కార్యదర్శులుగా సంతోష్, రాజు, మహిళా కార్య దర్శిగా రాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారిగా జిల్లా అధ్య క్షులు శిరుప సతీష్ కుమార్, పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సోలం కృ ష్ణయ్య వ్యవహరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్, జిల్లా ఉ పాధ్యక్షులు బండారి జగదీష్, మూడ్ కసన్ సింగ్, హెడ్ క్వార్టర్ కార్యదర్శి రామ్మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు జయశ్రీ, గోవర్ధన్, శంకర్ పాల్గొన్నారు.

ములుగు జిల్లా ఆర్థిక కార్యదర్శిగా పోరిక శంకర్



నవతెలంగాణ -తాడ్వాయి

స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్‌టియు) ములుగు జిల్లా కౌన్సిల్ సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శిగా తాడ్వాయి మండలం లోని ఇందిరా నగర్ పాఠశాలలో పనిచేస్తున్న పోరిక శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. తన ఎంపికకు సహకరించిన జిల్లా బాధ్యులు శిరుప సతీష్‌కుమార్, ఏళ్ళ మధుసూదన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోలం కృష్ణయ్య, మండల బాధ్యులు కందిక రాజు, జన్ను శ్యామ్సన్‌కు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో సంఘ నిర్మాణానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పర్వత రెడ్డి, జిల్లా బాధ్యులు శిరుప సతీష్‌కుమార్, ఏళ్ళ మధుసూదన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోలం క్రిష్ణయ్య, మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల పాదయాత్ర విజయవంతం చేయాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షురాలు సాంబలక్ష్మి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఉద్యమకారుల ఫోరం పాదయాత్రను విజయవంతం చేయాలని జిల్లా అధ్య క్షురాలు సాంబ లక్ష్మి కోరారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జయ శంకర్ విగ్రహం వద్ద ఆమె విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ కరీంనగర్ నుండి వేములవాడ వరకు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని ఉద్యమకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోసినేని రాజేశ్వరి శారద పుష్ప ప్రసన్న రజిత పద్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్
మంగళవారం నవంబర్ 26, 2024



ఉద్యమకారుల హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఉద్యమకారుల హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద మండల అధ్యక్షుడు ఉప్పునూతుల లింగమూర్తి అధ్యక్షతన పాద యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అదితిగా జిల్లా అధ్యక్షులు రజినీ కాంత్ హాజరై మాట్లాడారు. ఈ నెల 27,28వ తేదీల్లో జరిగే పాదయాత్రకు తెలంగాణ మలిదశ ఉద్యమకారులందరూ తప్పక హాజరు కావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. స్వామి వివేకానంద విగ్రహాన్ని తొలగించాలనే ప్రయత్నాలను ఉద్యమకారుల ఫోరం తీవ్రంగా ఖండిస్తుస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారుల రాష్ట్ర కో కన్వీనర్ శ్రీనివాస్, ఉద్యమ కారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు, జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి, నర్సంపేట మండల అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు మాదాసి శ్రీనివాస్, గోనెల కరుణాకర్ , మండల కార్యదర్శి రజిత పాల్గొన్నారు.



ప్రజల వద్దకు ప్రజాపాలన ఫలాలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రజల వద్దకు ప్రజాపాలన ఫలాలు చేరుతున్నాయని నెల్లుట్ల సుమన్ అన్నారు. సోమవారం మండలంలోని అమీనాబాద్, లింగగిరి, ఎల్లాయగూడెం గ్రామాలలో ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాల కళాజాత కళా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ సాంస్కృతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ మాట్లాడారు. ప్రజల వద్దకు ప్రజాపాలన ఫలాలు అందాయని అన్నారు. ఏడాది కాలంలోనే ప్రజలు ఎప్పుడు కనివిని ఎరుగని అభివృద్ధిని సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు యుద్ధ ప్రాతిపదికన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తాళ్ల సునీల్, యోచన, పడిదం రాజేందర్, గాదెపాక బాబు, బరిగెల రవీందర్, మహిళలు, గ్రామ పుర ప్రముఖులు, పెద్దలు పాల్గొన్నారు.



పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ఎంపీడీఓ మాలోతు శంకర్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

పరిసరాల పరిశుభ్రత పాటిం చాలని ఎంపీడీఓ శంకర్ నాయక్ సూచించారు. మండ లంలోని అన్నారం షరీఫ్, పెద్దతండా, దూపతండ గ్రామాల్లోని పాఠశాలలను, అంగన్వాడి కేంద్రా లను సోమవారం సంద ర్శించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాలను పరిశీలిం చారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంగన్ వాడీ కేంద్రాల్లో పిల్లలకు,గర్భిణులకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రధాన ఉపాధ్యాయులు అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మానుకోట మహాధర్నాకు బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-నెక్కొండ

మహబూబాబాద్ జిల్లాలో జరిగే మానుకోట చలో మహాధర్నా కార్యక్రమానికి నెక్కొండ నుండి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. వాహన శ్రేణిని పార్టీ మండల అధ్యక్షులు సంగని సూరయ్య, న్యాయవాది కొమ్ము రమేష్‌యాదవ్‌లు జెండా ఊపి ప్రారంభించారు. పలువురు రైళ్లలో తరలివెళ్లారు. మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్, మాజీ జెడ్పీటీసీ లావుడ్యా సరోజన హరికిషన్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు బిక్షపతి, మాజీ సర్పంచ్ స్వరూపరవి, మాజీ ఉపసర్పంచ్ వీరభద్రయ్య, తోట సాంబయ్య, దొనికెన సారంగం, వాగ్యానాయక్, ఈదునూరి యాకయ్య, చరణ్, మదార్, యాకయ్య పాల్గొన్నారు.



ఎంసీపీఐ పార్టీ కృషితోనే పోడు పట్టాలు

నవతెలంగాణ-నెక్కొండ



దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ పార్టీ ఎంసీపీఐ పార్టీలో చేసిన కృషితోనే ఆనాడు పేదలకు, గిరిజనులకు పోడు పట్టాలు, పట్టా పాసు పుస్తకాలు ప్రభుత్వాలు జారీ చేశాయని ఎంసీపీఐ అనుబంధ ఏఐ సీటీయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి మొగిలి అన్నారు. మండలంలోని తోపన పల్లికి చెందిన తుళ్ల యాకయ్యతో పాటు పలువురు సోమవారం ఎంసీపీఐ పార్టీలో చేరగా మొగిలి, జాటోత్ బిచ్చానాయక్ పార్టీ కండువా పార్టీలో ఆహ్వానించారు. పార్టీలో ఓంకార్ ప్రజల కోసం చేసిన కృషిని గుర్తెరిగా ఓంకార్ అభిమానులు తిరిగి ఎంసీపీఐ పార్టీలో చేరి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. పోడు రైతులు, పేదల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేస్తున్న ఎంసీపీఐ వెంట ప్రజలు నిలుస్తున్నారని, బూర్జువ పార్టీల మోసాల ప్రజల బలికావొద్దన్నారు.



ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ-ఖానాపురం

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమ కారుల మండల ప్రధాన కార్యదర్శి గాదె రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా వారు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, జ్యోతిరెడ్డి, నందగిరి రజినీకాంత్ ల పిలుపు మేరకు 27, 28 తేదీల్లో కరీంనగర్ నుండి వేములవాడ మహాసంకల్ప పాదయాత్రను చేపట్టారని తెలిపారు. పాదయాత్రను ఉద్యమకారులు ఐక్యంగా ఉండి విజయవంతం చేయాలన్నారు. 27,28వ తేదీల్లో జరిగే పాదయాత్రకు తెలంగాణ మలిదశ ఉద్యమ కారులందరూ తప్పకహాజరు కావాలన్నారు. రాష్ట్రప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆనంతుల వెంకటేశ్వర్లు సతీష్,లక్ష్మియ్య, షేక్ జాఫర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో కాంగ్రెస్ నాయకుల సందర్శన

నవతెలంగాణ-ఖానాపురం



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్‌తో కలిసి సందర్శించారు. కల్లాలలో రైతులు ఆరబోసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధ నలకు లోబడి ధాన్యాన్ని విక్రయించుకోవాలని అన్నారు.ధాన్యంలో తాలు, మట్టి లేకుండా శుభ్రపరచుకోవాలన్నారు. తేమ శాతం లేకుండా ధాన్యాన్ని అరబోసుకోవాలని, మ్యాచర్ వచ్చిన ధాన్యానికి మాత్రమే వ్యవసాయ అధికారులు టోకెన్లు మంజూరు చేస్తారని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అధికారులు అలసత్యం వహించవద్దని కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు.కాంటా వేసిన ధాన్యానికి నిర్ణీత గడువులోగా నగదు రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని సూచించారు. వారి వెంట సెంటర్ ఇన్చార్జి వీరమనేని సాగర్, రైతులు ముఖేష్, వేణుగోపాల్ లతోపాటు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

మార్కెట్ చైర్మెన్ రావుల హరీష్‌రెడ్డి

నాగారంలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి నిలిచి అందు బాటులో కొనుగోళ్లు, రైత న్నలకు రుణమాఫీ, ధా న్యంకు భోనస్ చెల్లి స్తోందని నెక్కొండ వ్యవ సాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగారం గ్రామంలో ఝాన్సీ గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా రైతు ప్రభుత్వంగా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రజాపాలనలో లబ్ది పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే రూ.2320గరిష్ట మద్దతు ధర చెల్లించడంతో పాటు రూ.500 బోనస్ ప్రభుత్వమే చెల్లిస్తోందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే ధాన్యంలో తాలు, చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రపరచుకోవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు



పెండ్యాల హరిప్రసాద్, ఏపీఎం శ్రీనివాస్, సీసీ వెంకట్, మార్కెట్ డైరెక్టర్లు బొమ్మెరబోయిన రమేష్‌యాదవ్, జమ్ముల సోమయ్య, సొసైటీ డైరెక్టర్ లక్ష్మీరాములు, వివో అధ్యక్షురాలు కొమల, ఈదునూరి ప్రభాకర్, శ్రీనివాస్, ఉప్పల లక్ష్మణ్, తూము బిక్షం, భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పత్తికి మద్దతు ధర అమలు చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

పత్తి రైతులకు కనీస మద్దతు ధర అమలు చేయడంతో పాటు ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా క్వింటాకు రూ. 475 బోనస్ ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏసిరెడ్డి నగర్‌లోని కుసుమ రఘునాథ్ భవన్‌లో పుచ్చకాయల కృష్ణారెడ్డి అధ్యక్షతన తెలంగాణ పత్తి రైతుల సంఘం సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ మాట్లాడారు. తెలంగాణలో పత్తి సాగు విస్తీర్ణం క్రమంగా తగ్గుతుందని 2024-25లో 43.76లక్షల ఎకరాల్లో సాగుచేయగా, 2023-24లో 44.52లక్షల ఎకరాల్లో సాగైందని అంతకుముందు గరిష్టంగా 55లక్షల ఎకరాల్లో పత్తి సాగు అయిందన్నారు. అంటే, 2024-25లో రాష్ట్ర పత్తిసాగు గరిష్ట విస్తీర్ణంలో దాదాపు 11.24లక్షల ఎకరాల మేర విస్తీర్ణం పడిపోయిందన్నారు. ఒకవైపు సాగు ఖర్చు పెరుగుతుండగా మరోవైపు ఆదాయం అస్థిరంగా తగ్గుతూ వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తి సాగు ఆర్థిక అంశాలను



లోతుగా పరిశీలించి పత్తి రైతుల ఆదాయాన్ని పెంచే మార్గాలను సూచించాలని కోరారు. ఈసదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, బొంతు రాంబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదినేని రమేష్, రాష్ట్ర నాయకులు మర్తినేని పాపారావు, భూక్యా చందునాయక్, చల్లా నరసింహారెడ్డి, కడియాల వీరాచారి, కొంగర నరసింహస్వామి, సంజీవ్‌రెడ్డి, కోబల్ పాల్గొన్నారు.



బస్తీ దావఖానా ఏర్పాటుకు స్థల పరిశీలన

నవతెలంగాణ కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ సుందరయ్య నగర్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బస్తీ దావఖానాకు సోమవారం అధికారులు స్థల పరిశీలన చేశారు. 14వ డివిజన్ లో బస్తీ దావఖాన లేకపోవడం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్థానిక నాయకులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సోమవారం ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సుందరయ్య నగర్‌లోని కమిటీ హాల్ వద్ద గల స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎన్టీఆర్ నగర్ లోని కమిటీ హాల్ నిర్మాణానికి, స్మశానవాటిక అభివద్ధి పనులకు నిధులు మంజూరైనందున ఆయా ప్రాంతాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, సుందరయ్య నగర్, ఎన్టీఆర్ నగర్ గ్రామ అధ్యక్షులు త్రికోవెల శ్రీను, ఈర్ల రాజేందర్ నాయకులు నీలం రాజేష్, ఖయ్యూం, సంధాని, చిలివేరు శైలజ, పురాణం రవి, పిట్ట నగేష్, తదితరులు పాల్గొన్నారు.



బీసీటీప జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హైదరాబాద్ నగరంలో సోమవారం బీసీటిప రాష్ట్ర అధ్యక్షులు శ్రీకృష్ణుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వివిధ జిల్లా శాఖలను ప్రకటించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్‌గా తుమ్మ తిరుపతి, జిల్లా అధ్యక్షులుగా తుమ్మ తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా కందగట్ల సురేష్, కోశాధికారిగా కొత్తకొండ కుమారస్వామిలను నియమించారు. ఈ సందర్భంగా బీసీటీప రాష్ట్ర అధ్యక్షుడు, జాక్టు సెక్రటరీ జనరల్ శ్రీకష్ణుడు మాట్లాడుతూ బలహీన వర్గాల బహుజనుల బిడ్డ తెలంగాణ ఉద్యమంలో సకలజనులు సమ్మెలో ఉపాధ్యాయ లోకాన్ని ముందుకు నడిపించి, తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర పోషించి తెలంగాణ నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పనిచేసిన ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో దిట్ట అయినా పూల రవీందర్‌ని ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని రాష్ట్ర బీసీటిప బలపరుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బిసిటిప రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఢిల్లీలో జరిగే 16వ ఆర్థిక సంఘం సమావేశానికి మేయర్

నవతెలంగాణ-వరంగల్

ఢిల్లీలో జరగనున్న 16వ ఆర్థిక సంఘం సమావేశానికి హాజరు కావాలని 16వ ఆర్థిక సంఘం ఆహ్వానం అందిన క్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం నగరం నుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. నేడు ఢిల్లీలో 16 వ ఫైనాన్స్ కమిషన్ 10లక్షల కంటే తక్కువ జనాభా గల నగరాల కేటగిరీకి చెందిన నగరాల జాబితాలో నగరం నుండి మేయర్ ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ సందర్భంగా నగరంలో వివిధ పథకాల కింద చేపట్టబడి కొనసాగుతున్న అభివృద్ధి పనుల స్థితిగతులు, పురోగతిని మేయర్ వివరించడంతో పాటు నగరాభివృద్ధికి అవసరమైన నిధుల గురించి మేయర్ ఆర్థిక సంఘానికి నివేదించనున్నారు.



వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

వివేకానందుడిని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని శివరాములు అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న స్వామి వివేకానందుడి విగ్రహాన్ని సోమవారం ఆయన సందర్శించి పుష్పాంజలి ఘ టించారు. ఈ సందర్భంగా శివ రాములు మాట్లాడుతూ... వివేకా నందుడి ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువ తరం చెడు ప్రభావాలకు లోను కాకుండా సన్మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం స్థానిక తాహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ ఫణికుమార్‌ను కలిసి చెన్నారావుపేట బస్టాండ్ సెంటర్లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వివేకానందుని విగ్రహం, ఆర్టీసీ బస్టాండ్ నిర్మించిన ప్రాంతాలతో పాటు ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించిన భూమినిఅధికారికంగా సర్వే చేయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భజరంగ్ దళ్ వరంగల్ జిల్లా కన్వీనర్ ఆదిత్య సాయి, విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు చొల్లేటి జగదీశ్వర్, సురక్ష ప్రముఖ్ చరణ్ లు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని రాంపూర్, మేడపల్లి, గోవిందాపురం, కనరావ్‌పేట, శనిగరం, అర్చనపెల్లి, రంగాపురం, ముచింపుల, నాగరాజుపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సన్నధాన్యం పండించిన క్వింటాలుకు 500 బోనస్తో ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. అన్ని విధాల రైతులను ఆదుకునే విధంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ జ్యోతి, ఏపిఎం సునీత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, సంపత్ రెడ్డి, మాలతి, మోహన్, బత్తిని మహేష్ జంగిలి మోహన్, మునిందర్, వెంకన్న, సంపత్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-ఆత్మకూరు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన సంఘటన ఆత్మకూరు మండలం కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై జే పరమేశ్వర కథనం ప్రకారం.. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కుక్కల వేణు తమ ఇంటి ప్రక్క వ్యక్తి ఇప్ప రాజు సోమవారం మృతి చెందగా అతని అంత్యక్రియలోకి పాల్గొని ఇంటికి వచ్చే క్రమంలో శ్మశానవాటిక గేటు వద్ద రాత్రి 9:30గంటల సమయంలో ములుగు నుండి అతివేగంతో వస్తున్న గుర్తుతెలియని కారు కుక్కల వేణుకు వెనుక నుండి ఢీ కొనగా తీవ్రగాయాలయ్యాయి. గమనించిన బంధువులు 108కు ఫోన్ చేసి వరంగల్లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అజాగ్రత్తగా, అతివేగంగా నడిపిన కారును గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వేణు కుమారుడు కుక్కల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిష్క రించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీల సత్వర పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 156అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జడ్పీ సీఈవో పాల్గొన్నారు.

ఈ నెల 29న జిల్లా20వ మహాసభలు

మండలంలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-నల్లబెల్లి

సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా 20వ మహాసభలు ఈ నెల 29న తారీకు 30వ తారీకు నిర్వహించనున్నట్టు మండల కార్యదర్శి కడియాల మనోహర్ తెలిపారు.ఈ మహాసభలు నర్సంపేటలో నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం మారెల్లి కుమారస్వామి స్తూపానికి పూలమాలవేసి నివాళులు అర్పించి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం నల్లబెల్లి గ్రామ సీపీఐ(ఎం) కార్యదర్శి బొడిగె సమ్మయ్య, నియోజకవర్గ నాయకులు. మండల కార్యదర్శి కడియాల మనోహర్ మాట్లాడారు. మహాసభలకు నాయకులు, మేధావులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య, హనుమకొండ శ్రీధర్, కుమారస్వామి, ఇస్లావత్ రవి, కట్ల రాములు, నియోజకవర్గ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఈ నెల 27న ఉద్యమకారుల పాదయాత్ర

నవతెలంగాణ-పర్వతగిరి



కరీంనగర్ జిల్లా నుండి వేములవాడ వరకు ఈనెల 27నుండి 28వరకు జరుగబోయే తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్రను జయప్రదం చేయాలని పర్వతగిరి మండల అధ్యక్షులు చల్లా వెంకన్న సోమ వారం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష మేరకు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం సంక్షేమం, తెలంగాణ పునర్నిర్మాణం భవిష్యత్ కోసం ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల ప్రధాన కార్యదర్శి బైరి అశోక్, కోశాధికారి గరుగురాజు, సహాయ కార్యదర్శి ఎండి గఫర్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

బంజరదొడ్డి వివాదంపై అధికారుల విచారణ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని వడ్లకొండ గ్రామ పంచాయతీకి సంబంధించిన బంజర దొడ్డి, అశురానా ప్రాపర్టీ స్థల వివాదం గురించి సోమవారం విచారణ నిమిత్తం వరంగల్ డివిజన్ పంచాయతీ అధికారి వేదవతి సందర్శించి గ్రామస్తులను నేరుగా అడిగి తెలుసుకుని విచారణ చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విచారణ చేపట్టిన నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ విచారణ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బి.సునీల్, గ్రామ ప్రజలు వల్లందాసు కుమార్, అలుగునూరి రాజు, బండి రాజు, పల్లె ఎల్లయ్య, కుమారస్వామి, కొమురమ్మ, బుచ్చమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

లింకు రోడ్డు ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలంలోని ల్యాబర్తి గ్రామంలోని లింకు రోడ్డు ఆక్రమించి రైతులకు దారి లేకుండా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుని రైతులకు, గ్రామస్తులకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈరేలి శ్రీనివాస్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో రైతులకు ఇబ్బందులు గుర్తించి పరిష్కరించాల్సిన అధికారులు జాప్యం చేస్తున్నారని, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. దారితో పాటు కెనాల్ ఒడ్డు స్థలం కుడా కబ్జాకు గురైందన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరారు.

అంబేద్కర్ మాటలను కాంగ్రెస్ అంతఃకరణ శుద్ధితో ఆచరిస్తుంది

అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనల కన్నా పాలకుల స్వీయ నైతికతే మన దేశ భవిష్యత్తును నిర్దేశిస్తుందని చెప్పిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మాటలను కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అంతఃకరణశుద్ధితో ఆచరిస్తున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం (జాతీయ న్యాయ దినోత్సవం) సందర్భంగా రాజ్యాంగం రూపకల్పనకు సుదీర్ఘకాలం శ్రమించిన మేధావుల కృషిని మంత్రి సురేఖ స్మరించుకున్నారు. భారత రాజ్యాంగానికి ఆమోదం లభించిన నవంబర్ 26 భారతదేశ ప్రజలందరికీ ఎంతో ప్రత్యేకమైనదని మంత్రి అన్నారు. స్వాతంత్ర్యానంతరం దశ దిశ లేని భారతదేశానికి నూతన రాజ్యాంగంతో జవసత్వాలు సమాకూరి, గొప్పగా పురోగమించిందని అన్నారు.

గంజాయి,మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సీఐ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-ధర్మసాగర్

గంజాయి మత్తు పదార్థాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉంది,సైబర్ గేమ్‌లు పట్ల సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండా లని స్థానిక సీఐ ఏ ప్రవీణ్ కుమార్ సూచించారు. సోమవారం ముప్పారం గ్రామంలోని కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులతో ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ సైబర్ క్రైమ్స్ అవగాహన, మహిళా భద్రత, 100 డైల్ గురించి, గంజాయి లాంటి మత్తుమందుల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.

నవతెలంగాణ

మహబూబాబాద్

8

మంగళవారం నవంబర్ 26, 2024 www.navatelangana.com

జనగామ



ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ కౌన్సిలర్ మేడే శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా సోమవారం స్థానిక ధర్మకాక్షలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. హైదరాబాదులోని మై హెల్త్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి వచ్చిన రోగులకు పరీక్షలు చేసారు. అవసరమైనటువంటి వారికీ మందులను ఉచితంగా అందజేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు సుమారు 80 మంది రక్తదానం చేశారు. అనంతరం మహా అన్నదానము కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత నాగచారి, జనగామ పట్టణ అధ్యక్షులు చెంచార బుచ్చిరెడ్డి, 16 వార్డు కౌన్సిలర్ గాదెపాక రామచందర్, 30 కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొట్ల నర్సింగరావు, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి, డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రాజమౌళి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిరా కృష్ణస్వామి, నర్మెట్ట మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, బచ్చన్నపేట మండల అధ్యక్షులు బాల్‌రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ జమాల్ షరీఫ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జాఫర్, సోషల్ మీడియా జనగామ జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి, మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

సేవలందిస్తున్న క్రిస్టియన్ సంస్థలకు దరఖాస్తులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వివిధ రంగాలలో విశేష సేవలు అందిస్తున్న క్రిస్టియన్ సంస్థలు, వ్యక్తులు గౌరవ సత్కారం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీల సంక్షేమ అధికారి బి.రవీందర్ సోమవారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని ఎంపిక చేయబడిన క్రైస్తవ సంస్థల అర్హులైన అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వంచే గౌరవ సత్కారం పొందుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. సామాజిక సేవా రంగం, విశిష్టమైన వైద్య సేవలు, విద్యాబోధన, సాహిత్యం, కళలు, క్రీడా తదితర రంగాలలో పది సంవత్సరంల పైబడి విశేషమైన సేవలు అందిస్తున్న క్రైస్తవులు, విద్యా, సామాజిక సేవా రంగాలలో 30 సంవత్సరములు పైగా సేవ చేస్తూ ఉన్న క్రైస్తవ సంస్థలు ఈ గౌరవ సత్కారం అందుకొనుటకు అర్హులుగా పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు, సంస్థలు తమ దరఖాస్తులను నిర్ణీత నమూనాలను సంబంధిత జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారికి ఈనెల 23వ తేదీ నుండి స్వీకరిస్తున్నందున డిసెంబర్ 5వ తేదీలోగా తమ దరఖాస్తులను జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి కార్యాలయం, రూమ్ నెంబర్ ఎఫ్-25, సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం, జనగామ చిరునామాకు దరఖాస్తులను అందచేయాలన్నారు. నామినేషన్లు www.tgcmfc.in అంతర్జాలమునందు గాని లేదా జనగామ లోని జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో పొందవచ్చునన్నారు. మరిన్ని వివరాలకు 040-23391067 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పల్లా పరామర్శ..

ఒక్కో కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేత..



నవతెలంగాణ-బచ్చన్నపేట

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన దూసరి సాయిబాబా, ఎనుగుల కరుణాకర్‌ల కుటుంబాలను సోమవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సాయం అందించారు పిల్లల చదువుకు తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని, ఎవరు అధైర్య పడవదన్నారు. వీరి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు ముశిని శ్రీశైలం, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మాజీ మండల సర్పంచ్‌లు ఫోరం అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి మాజీ సర్పంచ్‌లు ముసిని సునీత రాజు గౌడ్, కోనేటి స్వామి, మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, నాయకులు ముసిని ఎల్లయ్య, రాంబ్రహ్మం, జానీ, బాలయ్య రవి, యాదగిరి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

రూ.40 వేల ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఇటీవల మరణించిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. రఘునాథపల్లి మండలం ఎల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన గంపల పర్శరాములు మరణించగా 1999-2000 పదవ తరగతి చదువుకున్న తోటి స్నేహితులు బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని రూ.40వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో స్నేహితులు, తది తరులు పాల్గొన్నారు.

రైతుల క్షేమం కోరే ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

రైతుల క్షేమం కోరే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి అన్నారు. సోమవారం రైతుల క్షేమమే లక్ష్యంగా బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో తపస్‌పల్లి రిజర్వాయర్ నుండి వచ్చే నీటిని నాగిరెడ్డిపల్లి, గంగాపూర్, పడమటి కేశవాపూర్, ఆలింపూర్ బచ్చన్నపేట, పోచ్చన్నపేట చెరువులకు మళ్లించడం జరిగింది. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజకీయ ఉనికి కోసమే కేటీఆర్ ధర్నా

జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మినేని సతీష్

నవతెలంగాణ- దంతాలపల్లి



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టిన ధర్నా కార్యక్రమం తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికె తప్పా గిరిజన జాతి మీద ప్రేమ కాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి, దాట్ల మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్ అన్నారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలోని నెరేళ్ళ గ్రామంలో ఇసుక లారీలతో అమాయక జనాన్ని చంపిన ఘనుడు, ఇదేంటి అని అడిగిన బంధువులను కేసులు పెట్టి జైల్లో పెట్టిన నరరూప రాక్షసుడు కేటీఆర్ అని ఆయన అన్నారు. అలాగే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజి కోసం గిరిజన భూములను లాక్కున చరిత్ర టిఆర్ఎస్ పార్టీదే అని, గిరిజనజాతి తరుపున పోరాడుతున్న కౌన్సిలర్ రవిని చంపిన హంతుకులు ఈరోజు ధర్నా చేయడం సిగ్గుచేటని విమర్శించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో మీ పార్టీని మిమ్ముల్ని భూస్థాపితం చేస్తారని ఆయన హెచ్చరించారు.

28న ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణ

కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ కేంద్రం లోని గిరిజన భవన్ లో నవంబర్ 28న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. సోమవారం ఐడీవోసి లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.బ్రహ్మచారి, ప్రత్యేక అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 28న రాష్ట్రం నుంచి జయ జయహే ప్రజా పాలన అనే కళా బృందం ప్రొఫెసర్‌అలేఖ్య పంజాల, చైర్‌పర్సన్ సంగీత నాటక అకాడమీ సారథ్యంలో జిల్లాకు విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే జిల్లాలో నవంబర్ 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల జిల్లా కళాయాత్ర మూడు బృందాలుగా ఏర్పడి ప్రతిరోజు ఉదయం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహిస్తుందన్నారు. ఈకార్యక్రమానికి జిల్లాకు విచ్చేసే కళా బృందానికి అవసరమైన ఏర్పాట్లను చూడాలని, అదే విధంగా కార్యక్రమం నిర్వహించే చోట సిట్టింగ్ అరేంజ్ మెంట్స్, వీఐపీ గ్యాలరీ, ప్రెస్ గ్యాలరీ, ఎలక్ట్రిసిటీ, తాగునీరు, టాయిలెట్లు, వైద్య శిబిరాన్ని, ఫైర్ సేఫ్టీని, అవసరమైన బందోబస్తును తదితర ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈకార్యక్రమానికి వచ్చే అతిథుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి మధుసూదన్‌రాజు, సీపీవో సుబ్బా రావు, జిల్లా పౌరసంబంధాల అధికారి పి.రాజేంద్రప్రసాద్, జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్‌కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, జిల్లా వైద్యాధికారి డాక్టర్.జి.మురళీధర్, జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎ.రవీందర్‌రెడ్డి, ఇంటర్మీడియేట్ అధికారి మధు, మున్సిపల్ డీఈ ఉపేందర్, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్‌రెడ్డి, మేమ్మా అధికారి మొయినుద్దీన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

నేడు జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన, వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-తొర్రూరు

కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాలలో నవంబర్ 26న జరుపతలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తొర్రూరులో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని విశ్రాంతి భవనం నుండి ప్రారంభమైన ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్ మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు నిర్వహించరు. అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జరిగిన ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముంజంపల్లి వీరన్న అధ్యక్షత వహించగా ఎఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఓమ భిక్షపతి, టీయూసీఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, సీఐటీయూ జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి శివ్వారపు శ్రీధర్, ఉడుగుల చిన్న లింగయ్యలు ప్రసంగించారు. నేడు (మంగళవారం) దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో జరుగు నిరసన కార్యక్రమంలో రైతు, కార్మిక, వ్యవసాయ కూలీ సంఘాల నాయకులతోపాటు వేలాదిమంది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మోడీ సర్కార్‌కు తమ నిరసన తెలియజేయాలని వారు పిలుపునిచ్చారు. గత నాలుగు సంవత్సరాల క్రితం ఢిల్లీ మహానగరం చుట్టూ రైతాంగం13 నెలలు ఆందోళన అనంతరం మోడీ ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. మోడీ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజా ఆగ్రహానికి గురిగాక తప్పదని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆల్ ట్రేడ్ యూనియన్స్ సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, బందు మహేందర్, ఇరుగు నాగయ్య, సోమిరెడ్డి, పల్లెల పాపారావు, గణపురం లక్ష్మణ్, యాకయ్య, సాంబయ్య, దోనికేన దర్గయ్య, జక్కుల యాకయ్య, గుండాల సోమనర్సయ్య, మురళి,వీరన్న లింగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక బడ్జెట్‌పై తహసీల్దార్‌కి వినతి..

నవతెలంగాణ-దంతాలపల్లి

50 శాతంతో కనీస మద్దతు ధరను ఇచ్చేందుకు చట్టపరమైన హామీ కల్పిస్తూ బడ్జెట్‌లో ఇలాంటి చర్యలు తీసుకోలేదని సీఐటీయూ, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ చంద్రరాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి మోహన్, అఖిల భారత రైతు కూలీ సంఘం తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు ఊడుగుల లింగన్నలు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వరుసగా పదో సారి రైతు వ్యతిరేక, ప్రజావ్యతిరేక బడ్జెట్ సమర్పించిందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, వ్యవసాయ రంగానికి ఊతమిచ్చేలా చేసిందేమి లేదన్నారు. 2022-2023తో పోలిస్తే 2024-2025లో వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు చేసిన కేటాయింపులు ఏకంగా రూ.81 వేల కోట్ల మేరకు తగ్గాయన్నారు. చిన్న కమతల వ్యవసాయాన్ని పూర్తిగా ధ్వంసం చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. ఎరువులు, ఆహార సబ్సిడీలు గతంతో పోలిస్తే పెద్ద మొత్తంలో తగ్గాయన్నారు. కీలక రంగాల్లో చేసిన కేటాయింపులు చూస్తేనే మోడీ ప్రభుత్వ వైఖరి ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. అభివృద్ధి చెందాల్సింది రైతులు కాదు, ఆదాని, అంబానిలన్న విషయాన్ని ఈప్రభుత్వం తన చర్యలతో స్పష్టం చేస్తుందని విమర్శించారు. కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను సవరించి, ధరలకనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచి కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి పర్మినెంట్ చేయాలన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ స్కీమ్‌లో 200ల పని దినాలను పెంచి కనీస వేతనం రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి మోహన్, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు ఊడుగుల లింగన్న, మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, సీఐటీయూ మండల కార్యదర్శి కారపాటి వెంకన్న, రామేశ్వరం, లక్ష్మయ్య, వెంకటరామనరసయ్య, రమేష్, చిర్ర యాకన్న, ఇరుగు నాగన్న, పుల్లపు సాయిలు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలి

వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.మురళీధర్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ అన్నారు. కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు పక్షోత్సవాల నిర్వహణ లో భాగంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యలయం లో వైద్యాధికారులకు, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్స్, లేప్రసి నోడల్ సూపర్వైజర్లలతో జరిపిన సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని తెలిపారు. డిసెంబర్ 2 వ తేధి నుండి 15 వ తేధి వరకు నిర్వహిచే కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు కార్యక్రమములో ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారి వారి క్షేత్రస్థాయిలో స్పర్శ లేని మచ్చలు గాని, రాగి వర్ణము కలిగిన మచ్చలు గాని ఉంటే అట్టి వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి పంపించి నిర్ధారించాలని, ఒకవేళ కేసును గుర్తిస్తే పూర్తి కాలం చికిత్స తీసుకునేటట్లు ఆశా కార్యకర్తలు వారిని ప్రోత్సహించాలన్నారు. గృహ సందర్శనలో ఆశా కార్యకర్తలు కుటుంబంలోని ఇంటి సభ్యులందరిని క్షుణ్ణంగా పరీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ నాగేశ్వర రావు, డాక్టర్ విజయ్, డాక్టర్ లక్ష్మినారాయణ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాల్యా, ఎల్లయ్య, వనకర్, లవరం, ఆరోగ్య విద్యా బోధకులు, రాజు, గీత, పురుషోత్తం, శారద, సబ్ యూనిట్ ఆఫీసర్, రామకృష్ణ, ఇంచార్జ్ ఎస్.మంగమ్మ, వైద్యాధికారులు, లెప్రసీ నోడల్ సూపర్వైజర్‌లు తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ లీడర్లను తయారు చేయాలి: డీఈవో

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడే విధంగా తీర్చిదిద్దాలని, గ్లోబల్ లీడర్లను తయారు చేయాలని విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం డీఈవో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాజోల్, బలపాల కేజీబీవీ పాఠశాలలను సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సమాజ నిర్మాణానికి అత్యంత మౌళికమైన మార్గం విద్య అని, ఇందులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేసి జిల్లాలోని విద్యార్థులలో కనీస సామర్థ్యాలు సాధించే విధంగా చేయాలని, ప్రతి పిల్లవాడు ఇంగ్లీషు లో మాట్లాడే విధంగా కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తయారు చేయాలన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి తెలిపారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి అనుమాండ్ల వెంకటరెడ్డి, 14 వార్డులో విశ్రాంత ఉద్యోగి రుద్రోజు శ్రీనివాసులు ఇటీవల మృతి చెందడంతో సోమవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉండి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు.ఎమ్మెల్యే వెంట తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, ఎఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, తొర్రూరు మాజీ సర్పంచ్ చాపల బాపిరెడ్డి, నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, హనుమాండ్ల నరేందర్‌రెడ్డి, తూనం శ్రావణ్ కుమార్, దొంగరి శంకర్, బిజ్జల అనిల్, ప్రహ్లాదరావు తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి: ఎంపీడీవో క్రాంతి

నవతెలంగాణ-ఇనుగుర్తి



చేపల పెంపకంతో మత్స్య కార్మికులు ఆర్థికంగా ఎదగాలని ఎంపీడీవో క్రాంతి అన్నారు. మండలంలోని బేటి చెరువు లో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇచ్చే ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో క్రాంతి ప్రారంభించారు. ఇనుగుర్తి మండల కేంద్రంతో పాటు కోమటిపల్లి గ్రామాలలో ఏడు చెరువులకు గాను 2.49 వేల చేప పిల్లలను సోమవారం మత్స్యకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం రాయితీతో ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్య సంఘాలకు ఆర్థిక చేయూత ఇస్తుందని తెలిపారు. చేపల పెంపకంతో మత్స్య కార్మికులు వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా చీఫ్ ప్రమోటర్ రమేష్, మత్స్యశాఖ అధికారి వేణు, కార్యదర్శి లక్ష్మీకాంత్, మండల అధ్యక్షుడు మల్లం యాకయ్య, సొసైటీ అధ్యక్షుడు మాలి ముత్తయ్య, సంఘం అధ్యక్షుడు లింగాల వీరయ్య, గుండ్రపల్లి వీరయ్య, చొప్పరి శంకరయ్య మత్స్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా నరేష్ నియామకం

నవతెలంగాణ-బయ్యారం:

లంబాడి హక్కుల పోరాట సమితి ఇల్లందు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా మండల కేంద్రానికి చెందిన నరేష్ నాయక్ నియామమయ్యారు. సోమవారం నరేష్‌నాయక్ మాట్లాడుతూ..గిరిజన జాతిపై జరుగుతున్న దాడులను, వేధింపులను అడ్డుకునేందుకు, ప్రశ్నించేందుకు ముందుకు వచ్చి లంబాడీ హక్కుల పోరాట సమితి బయ్యారం మండల అధ్యక్షులుగా కొనసాగుతూ ముందుకు వెళన్న క్రమంలో రాష్ట్ర నాయకత్వం వీరి సేవలను గుర్తించి ఇల్లందు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో అదనపు బాధ్యతలు ఇచ్చిన సంఘ స్టేట్ జనరల్ సెక్రటరీ తేజావత్ వాసు నాయక్, జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్‌ల కు ధన్యవాదాలు తెలిపారు.

దర్శనాల ఉమేష్‌కు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పరామర్శ..

నవతెలంగాణ-దంతాలపల్లి

గత కొన్ని రోజుల నుంచి గుండెపోటుతో బాధపడుతున్న ఆగపేట గ్రామ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ దర్శనాల ఉమేష్ స్వేరోను సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న దర్శనాల ఉమేష్ స్వేరో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల ఆయనను కుటుంబ సభ్యులు స్వగ్రామం దంతాలపల్లికి తీసుకువచ్చారు. సమాచారం తెలుసుకున్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట డోర్నకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు గుండె రామనరసయ్య, స్వేరో నాయకులు మంద శ్యామ్, మనోజ్, సురేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గండు ఐలయ్య వర్ధంతి

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఇనుగుర్తి మండలం తొలి ఉద్యమకారుడు, రాజకీయ విశ్లేషకులు గండు ఐలయ్య అని పీఏసీఎస్ చైర్మన్ ధీకొండ వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో గండు ఐలయ్య 41 వ వర్ధంతి సందర్భంగా స్థానిక చిన్న బస్టాండ్ వద్ద ఐలయ్య విగ్రహానికి పీఏసీఎస్ చైర్మన్ ధీకొండ వెంకన్న, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తిలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బేతమల్ల చంద్రయ్య, గండు నాగన్న, మోటమర్రి సాయిలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు తొర్రూరు మండలంలోని వెలికట్ట శివారు పరిధిలో ఉన్న పీఎస్ఆర్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు తెలిపారు. సోమవారం స్థానిక పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీలలో ఎంపికైన జిల్లాస్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

గర్భిణిలు పోషాకాహారం తీసుకోవాలి

ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు

నవతెలంగాణ-తొర్రూరు



గర్భిణులు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని, అప్పుడే శిశువు, తల్లి ఆరోగ్యవంతంగా ఉంటారని తొర్రూరు ఏరియా ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పి.సుగుణా కర్‌రాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర ఆధ్వర్యంలో సోమవారం స్థానికుడు పారుపల్లి అప్పయ్య వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు ఫార్మసిస్ట్ పారుపల్లి మహేశ్వర్ సహకారంతో డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణులకు పోషకాహారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా సుగుణాకర్ రాజు మాట్లాడుతూ పోషకాహార లోపం వల్ల గర్భిణీలు రక్తహీనత సమస్య ఎదుర్కొంటున్నారని, దాన్ని అధిగమించేందుకు పోషకాహారం తీసుకోవడం తప్పనిసరని అని తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ జడ్‌సీ రేగూరి శ్రీదేవి, పెద్దవంగర అధ్యక్షుడు ఎదునూరి శ్రీనివాస్, వైద్యులు మీరాజ్, కిరణ్‌కుమార్, ప్రియాంక, శంకర్, లయన్స్ ప్రతినిధులు రేగురి వెంకన్న, తీగల అమతారెడ్డి, స్థానికులు జలగం సతీష్, ఎడ్ల రాజిరెడ్డి, ఎడ్ల యాకూబ్‌రెడ్డి, బొమ్మగాని మహేష్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల అక్రమ అరెస్టులు అరికట్టాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

సర్పంచ్‌ల అక్రమ అరెస్టులు అరికట్టాలని తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మాటలు కాకుండా నిధులు మొత్తం ఒకేసారి రిలీజ్ చేసి సర్పంచ్ పెండింగ్ బిల్లుల సమస్య పరిష్కరించాలని, ఇచ్చినమాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర సర్పంచ్‌ల తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఇంటికన్నె గ్రామ సర్పంచ్ గణపారపు సరిత, రమేష్, జనసరి గ్రామ సర్పంచ్ కొండ్రెడ్డి శ్రావణి రవీందర్ రెడ్డి, పెనుగొండ ఎంపీటీసీ, ఎంకన్న, ధీకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

